# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 28, డిసెంబర్ 2023 | 16 పేజీలు




4వ పేజీలో...

## పురుషోత్తపట్నంలో జరగాల్సిన రాపత్తు ఉత్సవానికి ఈవో నిరాకరణ

-భద్రత కల్పించమని అడిగితే స్పందించలేదు .. ఈవో ఎల్.రమాదేవి

-వైభవోపేతంగా శ్రీగోవిందామండపంలో రాపత్తు ఉత్సవం

## సింగరేణిలో గుర్తింపు సంఘంగా...

# ఏఐటీయూసీ



### ఆరు ఏరియాల్లో ప్రాతినిధ్యం దక్కించుకున్న ఐఎన్‌టీయూసీ

- 11 ఏరియాల్లో అత్యధిక ఓట్లు పోలై గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ
- 3 వేల ఓట్ల మెజార్టీతో ఏఐటీయూసీకి గుర్తింపు కైవసం
- సంబురాల్లో మునిగి తేలిన ఏఐటీయూసీ నాయకులు
- ఇది కార్మిక విజయమే... సాబీర్‌పాషా

కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ విజయబావుటా ఎగురవేసింది... అందరి అంచనాలను తారుమారు చేస్తూ కార్మిక సంఘంగా మరోసారి అధికారాన్ని చేజిక్కించుకుంది. సింగరేణి సంస్థలో ఇప్పటి వరకు ఏడు సార్లు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగాయి. ఇందులో ఇప్పటి వరకు నాలుగుసార్లు ఏఐటీయూసీ ఘన విజయం సాధించింది. రెండుసార్లు టీబీజీకేఎస్, ఒకసారి ఐఎన్‌టీయూసీ గుర్తింపు సంఘంగా నిలిచాయి. అయితే ఐఎన్‌టీయూసీ ఆరు ఏరియాల్లో గెలుపొందగా, ఏఐటీయూసీ ఐదు ఏరియాల్లో విజయం సాధించింది. అయితే అన్ని ఏరియాలకు కలుపుకొని ఐఎన్‌టీయూసీ కంటే ఏఐటీయూసీకి 3 వేల ఓట్లు అధికంగా రావడంతో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ అధికారికంగా ప్రకటించారు.



దీంతో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కొత్తగూడెం హెడ్డాఫీస్ ఎదుట బాణసంచా కాల్చారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి... ఏఐటీయూసీ జిందాబాద్... సీపీఐ జిందాబాద్ అంటూ నినదించారు... బుధవారం 11

2లో..

## ప్రశాంతంగా..

# కోల్ పోల్

- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు పోలింగ్
- 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఓటింగ్
- ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్న కార్మికులు



## ఆరు గ్యారంటీలకు నేటి నుంచే దరఖాస్తుల స్వీకరణ

9వ పేజీలో...

ప్రజల చెంతకు ప్రజాపాలన

జాతరను తలపించనున్న దరఖాస్తుల స్వీకరణ

## కాంగ్రెస్ నేతృత్వంలో పామాయిల్ రైతు సంఘం

9వ పేజీలో...

- పాత కమిటీ రద్దుతో పెద్దఎత్తున పునరేకీకరణ
- ఎంఎల్ఏ అధ్యక్షతన కార్యవర్గానికి కసరత్తు
- ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ స్థానికులకే ఇవ్వాలని డిమాండ్
- సమాఖ్య నిర్ణయాలపై సమగ్ర సమీక్షపై దృష్టి

## ప్రజాపాలన నిర్వహణ కోసం నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారుల నియామకం

కొత్తగూడెం, డిసెంబర్ 27 – ప్రభాతవార్త:

ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జరిగే ప్రరజాపాలన కార్యక్రమం పర్యవేక్షణకు నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. జిల్లాలోని 23 మండలాల పరిధిలోని 481 పంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో ప్రజా పాలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడానికి నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.



16వ పేజీలో...

# సింగరేణిలో గుర్తింపు సంఘంగా... ఏఐటీయూసీ

(మొదటి పేజీ తరువాయి..)



| ఏరియా | గెలుపొందిన యూనియన్ |
|---|---|
| కొత్తగూడెం కార్పోరేట్ | ఐఎన్‌టీయూసీ |
| కొత్తగూడెం | ఐఎన్‌టీయూసీ |
| ఇల్లెందు | ఐఎన్‌టీయూసీ |
| మణుగూరు | ఐఎన్‌టీయూసీ |
| బెల్లంపల్లి | ఏఐటీయూసీ |
| మందమర్రి | ఏఐటీయూసీ |
| రామగుండం1 | ఏఐటీయూసీ |
| రామగుండం3 | ఐఎన్‌టీయూసీ |
| రామగుండం2 | ఏఐటీయూసీ |
| భూపాలపల్లి | ఐఎన్‌టీయూసీ |
| శ్రీరాంపూర్ | ఏఐటీయూసీ |

ఏరియాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగగా... రాత్రి 7 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ అన్ని ఏరియాల్లో ఫలితాలు వెల్లడించే సరికి అర్ధరాత్రి 12.30 దాటింది.

## ఇది కార్మిక విజయం : సాబీర్‌పాషా

ఇది ముమ్మాటికి కార్మిక విజయమేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. హెడ్డాఫీస్ ఎదుట జరిగిన సంబురాల్లో ఆయన పాల్గొన్నారు. కొన్ని సంఘాలు డబ్బు ఆశ చూపించినా కార్మికులు వాటికి లొంగకుండా నిజాయితీగా ఓట్లు వేసి ఏఐటీయూసీని గెలిపించారని అన్నారు.

తమకు ఓట్లు వేసి గెలిపించిన కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం కార్మికులకే అంకితం చేస్తున్నామని, తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కోల్..పోల్...

**కొత్తగూడెం, డిసెంబర్ 27 – ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. సంస్థ వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సంస్థ వ్యాప్తంగా మొత్తం 39,773 మంది ఓటర్లు ఉండగా 37,468 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంస్థ వ్యాప్తంగా 94.20 శాతం పోలింగ్ శాతం నరమోదైంది.

సింగరేణి సంస్థలో ఏడోసారి బుధవారం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు, ఎస్‌అండ్‌పీసీ అధికారులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

**-సింగరేణి సంస్థ వ్యాప్తంగా పోలింగ్ జరిగిన సరళి ఇలా ఉంది....**

| సమయం | కార్పోరేట్ | కేజీఎం | వైఎల్‌డీ | మణుగూరు | ఆర్జీ1 | ఆర్జీ2 | ఆర్జీ3 | భూపాలపల్లి | బెల్లంపల్లి | మందమర్రి | శ్రీరాంపూర్ | శాతం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 8.00 | 177 | 317 | 133 | 320 | 893 | 424 | 528 | 872 | 255 | 731 | 1277 | 14.90 |
| 9.00 | 282 | 650 | 218 | 617 | 1725 | 733 | 955 | 1782 | 394 | 1215 | 2461 | 27.22 |
| 10.00 | 446 | 887 | 272 | 881 | 2082 | 1088 | 1514 | 2218 | 490 | 1390 | 3804 | 38.64 |
| 11.00 | 665 | 1115 | 395 | 1156 | 2525 | 1470 | 1936 | 2886 | 577 | 2198 | 4820 | 49.89 |
| 12.00 | 782 | 1305 | 458 | 1442 | 3194 | 1805 | 2308 | 3334 | 678 | 2652 | 5665 | 59.39 |
| 1.00 | 887 | 1540 | 500 | 1716 | 3622 | 2129 | 2678 | 3660 | 756 | 3061 | 6266 | 67.42 |
| 2.00 | 955 | 1722 | 553 | 1870 | 3956 | 2561 | 2957 | 4009 | 829 | 3564 | 7024 | 75.45 |
| 3.00 | 1034 | 1951 | 564 | 2096 | 4961 | 3005 | 3308 | 4684 | 889 | 4139 | 7861 | 85.80 |
| 4.00 | 1124 | 2176 | 602 | 2365 | 5961 | 3320 | 3581 | 5073 | 952 | 4469 | 8403 | 93.09 |
| 5.00 | 1146 | 2207 | 604 | 2378 | 6221 | 3369 | 3612 | 5123 | 959 | 4515 | 5263 | 94.20 |

## ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

**మోతె, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
ప్రజా పాలనలో లబ్దిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ప్రత్యేక అదికారి తిరుపతయ్య, మాధవరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో ప్రజా పాలనపై గ్రామ ప్రత్యేక అదికారులు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. 28/12/2023 నుండి 6/1/2024 వరకు ప్రజా పాలన నిర్వహణ షెడ్యూల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పక్కా ప్రణాళికతో అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజా పాలన కార్యక్రమం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు అలాగే మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు కార్యక్రమం నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. మొదట రోజు బల్లుతండా, కర్కాయల గూడెం, బోడబండ్లగూడెం, అప్పన్నగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రజాపాలనలో మహాలక్ష్మీ, రైతు బరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు అలాగే చేయూత పథకాలపై దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. దరఖాస్తు పారాలు అన్ని గ్రామ పంచాయితీలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ హరిసింగ్ నాయక్, ఎంఈఓ గోపాలరావు, డిప్యూటి తాసిల్దార్ సూరయ్య, ఏఓ అరుణ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో ప్రజాపాలనకు 104 కౌంటర్లు

**మేళ్ళచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త**
స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంపట్ల జరిగిన మండలస్థాయి అవగాహన సదసు స్లో ఎం పిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలకు మండలంలోని అన్నిగ్రామాల్లో 104కౌంటర్లు ఏర్పాటు చే శామని, రెండు బృందాలుగా అధికారులను నియామకం చేశామని వివరించారు. 1వ బృందంలో తహసిల్దార్ జ్యోతి, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, ఎంపివో వీరయ్య, మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాసగౌడ్, విద్యుత్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, మండల వైద్యాధికారి డా. వేణుగోపాల్, ఏపి ఎం శ్రీనివాస్, ఈసి సందీప్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకన్న, 2వటీంలో ఎంపిడివో మహ్మద్‌ఇసాక్‌హుస్సేన్, డిప్యూటి తహసి ల్దార్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అధిక ధరలకు మద్యం అమ్మకం

**మద్దిరాల(నూతనకల్), డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని విజయదుర్గ మద్యం దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు బుధవారం దుకాణం ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణం నిర్వాహకులు ఇష్టానుసారంగా అధిక రేట్లకు విక్రయిస్తున్నారని వాపోయారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్ముతున్నారని ఉన్నతాదికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మూరగుండ్ల లక్ష్మయ్య, దామోర వెంకన్న, మూరగుండ్ల సోమయ్య, కొరిపెల్లి మదుసుదన్‌రెడ్డి, మోడెం వెంకన్న, నర్సింగ్ కొమరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసిన సర్పంచ్

**నూతనకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్‌ను లింగంపల్లి సర్పంచ్ గోరుగంటి ఉషా రామకిషన్‌రావు బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాల ఎంపికతోనే రైతులకు అధిక దిగుబడులు

**మోతె, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
నాణ్యమైన విత్తనాల ఎంపికతోని రైతులకు అధిక దిగుబడులు వస్తాయని ప్రభాకర్ హైబ్రిడ్ ప్రైవేట్ లిమిటెడ్ వెరైటీ రకం శివం 24 బెంగుళూరు రీజనల్ మేనేజర్ ద్వారా నాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కర్కాయలగూడెం గ్రామంలో గడ్డం జలందర్‌రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో రెండు ఎకరాల్లో శివం 24 రకం మిర్చి సాగు చేశారు. రైతులు మిర్చి సాగులో నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవడం వలన ఖర్చు ఆదా అవడంతో పాటు దిగుబడి ఎక్కువ వస్తుందని తెలిపారు. శివం 24 మిర్చి విత్తనాలు సాగు చేసిన రైతులు గతంలో కూడా అధిక దిగుబడి వచ్చి లాభాలు పొందారన్నారు. మిర్చి సాగుతో రైతులు ఏమైనా సలహాలు, సూచనలు పొందవచ్చని కంపెనీ ప్రతినిదులు తెలిపారు. ప్రభాకర్ హైబ్రిడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ కృష్ణ, హెచ్ శంకర్, డీలర్లు మహేష్, ఎల్ మహేష్, బాస్కర్, ఉప్పలయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పరిపాలన సద్వినియోగం చేసుకోవాలి: ప్రభుత్వ విప్

**ఆలేరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ఈ నెల 28 నుండి వచ్చే నెల 6 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆలేరు నియోజకవర్గం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కోరారు. బుధవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో రైల్వే అండర్‌పాస్ పనులను ప్రారంభోత్సవం కార్యక్రమంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో బాగంగా మహాలక్ష్మ, రైతు భరోసా, గృహలక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఈ గ్రామ సభల్లో అధికారులు స్వీకరిస్తారని చెప్పారు. అనంతరం ఆలేరు అండర్ పాస్ పనులను 90 రోజుల్లోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కండ్లాజ్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, కౌన్సిలర్ చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాలలో ప్రవేశాలకు అవకాశం

**ఖమ్మంలో ప్రారంభమైన స్మార్త పాఠశాల**

**ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి**

కారేపల్లి,డిసెంబర్ 27, ప్రభాతవార్త : ఫౌరహిత్యం వలు రకాల పూజలు నేర్చుకునేందుకు వీలుగా వేద పాఠశాలకు అవకాశం ఉందని పరస అనంతరామయ్య సోదరులు ధర్మ వ్యవస్థాపక ధర్మకర్త పరస పట్టాభి రామారావు బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ.... ఉమ్మడి ఖమ్మం జిల్లాలతో పాటు ఇతర జిల్లాలలో ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు సంబంధించి పూజలు, ప్రతిష్టలు ఇతర కార్యక్రమాలను నేర్చుకునేందుకు వీలుగా ఖమ్మం స్మార్త ఆగమ పాఠశాల ప్రారంభించడం జరిగిందన్నారు. ఆసక్తి కలవారికి ప్రస్తుతం ఉచితంగా బోధించడం జరుగుతుందన్నారు. వేద పండితులు వద్దమాని సుబ్రహ్మణ్య అవధాని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ పండితులు





వద్దమాని లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో జరుగుతున్నాయన్నారు. అయితే కొద్ది రోజులు తర్వాత శిక్షణ తీసుకొని వారికి వసతి ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాతల కోరిక మేరకు ఈ ప్రాంతంలో ఈ ఆగమ పాఠశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్చక కుటుంబాలు వినియోగం చేసుకోవాలని కోరారు.

# కెసిఆర్ నీడలో నడుస్తా: బానోతు మదన్‌లాల్

వైరా,డిసెంబర్27,(ప్రభాతవార్త): ఎన్ని అవంతరాలు వచ్చినా కెసిఆర్ నీడలో ఉంటానని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పార్లమెంటు ఇంచార్జి మదన్‌లాల్ పేర్కొన్నారు. నా అభిమానులను, కార్యకర్తలను, నాయకులను వదులుకోనని, నాకు అన్నివిధాలా సహకరించిన కార్యకర్తలను జన్మలో మరిచిపోనని మదన్‌లాల్ అన్నారు. బుధవారం ఇక్కడ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మాయపథకాలతో అధికారులకు వచ్చిన కాంగ్రేస్ పార్టీని ఎన్ని జిమ్ముక్కులు చేసినా ప్రజలను మనల్ని పొందడం అసాధ్యమన్నారు. అమలుకాని హామీలు ఇసూనత ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీ పరిస్థితి ఇప్పుడిప్పుడే ప్రజలకు అర్థమవుతుందన్నారు. అతి త్వరలో వారి బ్రహలు తొలగిపోతాయని తెలిపారు. కాంగ్రేసన పార్టీ ఇచ్చిన ఆరు హామీలకు ప్రజలు ఆకర్షితులయ్యారని మార్పు కోరుకున్నారని,





ఆరు పథకాలు అమలు చేయాలని, ఖచినచతంగా అమలు చేయాలన్నారు. బాణాల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలు కొత్తదనం కోరుకున్నారని, ఏది ఏమైనా కార్యకర్తలు అందరూ అధైర్యపడకుండా పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పార్లమెంటరీ పార్టీ నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, పవిత్రకుమారి, చల్లగుండ్ల నాగేశ్వరరావు, ధనేకుల వేణు, పార్టీ నాయకులు మిట్టపల్లి సత్యంబాబు, పుప్పాల అనంతరామయ్య, బానోతు సక్కుబాయి, రంగా సత్యనారాయణ, మాదినేని లక్ష్మణరావు, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, తన్నీరు నాగేశ్వరరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, మట్టూరి కృష్ణ, పెరుగు ప్రసాద్, లగడపాటి ప్రభాకర్, తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావు, మోరంపూడి ప్రసాదరావు, కొణతాలపల్లి సుబ్బారావు, ఏలూరి నర్సింహారావు, కారుకొండ బోస్, కృష్ణ, నాని, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 6 వరకు దరఖాస్తులు చేయండి

కొణిజర్ల,డిసెంబర్27,(ప్రభాతవార్త): ఆరు గ్యారంటీ పథకాలు అమలులో ప్రజల నుండి నేటి నుండి జనవరి6 వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి టి.సుమ, ఎంపిడివో కె.మహాలక్ష్మినమ తెలిపారు. బుధవారం పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులను పూర్తి వివరాలతో ఫిల్ చేయాలని, రాజకీయాలకు తావు లేకుండా ప్రజాప్రతినిధులకు తెలియజేసి ఉచితంగా చేయాల్సిన పనికి దరఖాస్తుదారులు, లబ్దిదారుల నుండి పైసలు తీసుకున్నట్లు తెలిస్తే కఠినచరనయలు తప్పవని హెచ్చరించారు.



ఉచితంగా నిర్వహించే దరఖాస్తులు 100 మందికి కౌంటర్ కోసం ఏర్పాటు చేసి మర్యాదగా పలకరిసూనత గ్రామదీపికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతగా చేస్తూ జాగ్రత్తగా అభయహస్తం గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మినమ రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, గృహజ్యోతి చేయూత పథకాలపై దరఖాస్తుల్లో నింపాలని, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు వివరాలు పొందుపరచాలని కుటుంబం నుండి విడిపోయిన వారికి సొంతంగా దరఖాస్తు చేసే విధంగా కృషి చేయాలని వారు తెలిపారు. రెండు టీములుగా ఏర్పడి నాలుగు గ్రామాల చొప్పున ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు తిరిగి రెండు గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. తహశీల్దార్ ఎంపిడివో పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమం అనేది నాలుగు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హుస్సేన్, ఎంపివో ప్రభాకర్‌రెడ్డి, ఎస్సై శంకర్‌రావు పాల్గొన్నారు.

# అభయహస్తంపై భయాందోళనలు నివృత్తి చేయాలి

వైరా,డిసెంబర్27,(ప్రభాతవార్త): అభయహస్తం దరఖాస్తులు స్వీకరణ గ్రామ, వార్డు సభల ద్వారా స్వీకరణ అభినందనీయమం, కాని ప్రజల్లో ఉన్న భయాందోళనలు నివృత్తినత చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. బుధవారం పాలడుగు పార్టీ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో భాగంగా గ్రామసభలు, మున్సిపాలిటీ పరిధిలో వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరణను సిపిఎం స్వాగతిస్తుందని అన్నారు. అదే క్రమంలో ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు కీలకమైన ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిన విషయం పున: ఆలోచన చేయాలని కోరారు. కొందరికి ఆధార్, రేషన్ కార్డులు లేవని, మరికొందరు ఆధార్ అడ్రస్, నివాస ప్రాంతం వేర్వేరుగా ఉంటే ఎక్కడ దరఖాస్తుచేయాలోఅర్థంకాక భయాందోళనలో ఉన్నారని, రైతులు భూములు వేర్వేరు రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్నాయని, మహిళలకు తమ పుట్టింటి వారు ఇచ్చిన భూములు ఒక్క గ్రామంలో ఉంటే మరో గ్రామంలో ఆధార్, రేష్ కార్డులు ఉన్నాయని, రైతు భరోసాకి ప్రత్యేక దరఖాసున్నల స్వీకరణ కాకుండా గత ప్రభుత్వం రైతుబంధు మంజూరు చేసిన విధంగానే రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు మంజూరు వెంటనే చేయాలని కోరారు. సొంత స్థలం ఉన్న దగ్గర ఇందిరమ్మ ఇళ్ళు దరఖాస్తు చేయాలా లేక ఆధార్ అడ్రస్ స్పష్టత ఇవ్వాలని, కిరాయి ఇళ్ళలో



నివాసం ఉంటున్న వారికి గృహజ్యోతి దరఖాస్తు చేయాలా లేక సొంత ఇళ్ళు ఉన్నవారు చేయాల మొదలగు అంశాలపై ప్రజల్లో ఉన్న గందరగోళం తొలగించి అర్హత కలిగిన వారందరికీ అభయ హస్తం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలని కోరారు. ఈ సమావేశంలో మండల సిపిఎం సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాజోజు రమణ, శాఖ కార్యదర్శి షేక్ మజీద్, మండల కమిటీ సభ్యులు షేక్ సైనాబీ, అబ్దుల్ రెహమాన్, మజీద్‌బీ, మౌలాలి, బొల్లం రామయ్య పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## జాతీయ స్థాయి అండర్17 బాలికల క్రికెట్ జట్టు ఎంపిక



అశ్వాపురం,డిసెంబర్27,(ప్రభాతవార్త). రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల అండర్ 17బాలికల క్రికెట్ పోటీలు స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23నుండి26వరకు మండలకేంద్రంలోని గౌతమీనగర్‌లో నిర్వహించారు.పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 19మంది బాలికలను జనవరిలో కేరళలోని త్రివేండ్రమ్‌లో జరుగనున్న జాతీయ జట్టులో ఆడేందుకు ఎంపిక చేసినట్లు ఎస్‌జిఎఫ్ బృందం పోలబోయిన అనిల్‌కుమార్ బానోత్ వీరన్న ఆదినారాయణ రాములమ్మ జనార్ధన్ దశబిబాబు తెలిపారు.జాతీయజట్టుకు ఎంపికైనవారిలో పి వైష్ణవిరత్న మణుగూరు(కెప్టెన్)అక్షిత హర్షిత వైష్ణవి ధృతి స్నిగ్ధ(రంగారెడ్డి)స్వాతి అనన్య భాగ్య(ఖమ్మం)ఇందు వైశాలి (మహబూబ్‌నగర్)శ్రీజ అక్షయ వర్షవర్ష(హైదరాబాద్)తులసిరెడ్డి (ఆదిలాబాద్) అస్మితసింగ్(మెదక్)స్టాండ్‌బైస్‌లో కె ఝాన్సీ(ఖమ్మం)నాగశ్రీ చరిత(రంగారెడ్డి)అక్షర (మహబూబ్‌నగర్)వున్నారు.

## ఆరుగ్యారెంటీలపై కార్యదర్శులకు అవగాహన



అశ్వాపురం,డిసెంబర్27,(ప్రభాతవార్త). రాష్ట్రప్రభుత్వం అమలుచేయనున్న 6గ్యారెంటీలపై బుధవారం మండలకేంద్రంలోని రైతువేదికలో పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన మండల అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో వారంరోజులు పాటు నిర్వహించే గ్రామసభలలో ఎవరికీ అన్యాయం జరుగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందేలా లబ్దిదారులను గుర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎంపీడీఓ వరప్రసాద్ ఎంపీఓ శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాయితీని సద్వినియోగం చేసుకోవాలి


అశ్వాపురం,డిసెంబర్27,(ప్రభాతవార్త).



రాష్ట్రప్రభుత్వం ఇ చలాన్లపై భారీ రాయితీ ప్రకటించిన నేపథ్యంలో వాహనదారులు తమ వాహనాలపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కింద నమోదైన చలాన్లను తక్షణమే చెల్లించాలని సీఐ రవీందర్ బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.పెండింగ్ చలాన్లను చెల్లించేందుకు ప్రభుత్వం జనవరి10వరకు గడువు ఇచ్చినందున వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పలువురిని పరామర్శించిన మదన్‌లాల్

వైరా,డిసెంబర్27,(ప్రభాతవార్త):



వైరా మున్సిపాలిటీ పరిధిలో బుధవారం మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. పలుచోట్ల పలువురిని మదన్‌లాల్ పరామర్శించారు. బిసి కాలనీలో ఇటీవల చనిపోయిన దాసరి క్రిష్ణ దశదిన కార్యక్రమంలో పాల్గొని దాసరి క్రిష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. తాళ్లూరు కొండను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఏదునూరు పెద్ద కోటయ్య ఇంటికి వెళ్లి కోటయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన కుమారులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మద్దెల రవి, కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, మరికంటి శివ, మోరంపూడి ప్రసాద్, నల్లబోలు వెంకటరెడినడ, అప్పం సురేష్, ఆదూరు ప్రేమ్‌కుమార్, పెరుగు ప్రసాద్, పాముల వెంకటేశ్వర్లు, కారుకొండ బోసు, వల్లెపు రాము, తోటకూర వీరబాబు, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, కొమ్ము సైదులు, దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## గ్రామసభలకు ఆరు టీంలు ఏర్పాటు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాలన ప్రజలకు చేరవలోకి తేవడానికి ప్రభుత్వం యొక్క ఆరు హామీలను నెరవేర్చేందుకు 28.12.2023 నుండి 06.01.2024 వరకు 8 రోజుల పాటు అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ధరఖాస్తులు స్వీకరించబడతాయని, అందుకు సర్వం సిద్ధం చేసినట్లుమండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ.ముత్యాలరావు తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు సరఫరా చేసిన నిర్దీత ధరఖాస్తు ఫారంను నింపి అట్టి ధరఖాస్తుకు ఆధార్‌కార్డ్, రేషన్ కార్డ్ జిరాక్స్ ప్రతులను జత చేసి గ్రామసభలో జరిగే రోజున కౌంటర్ నందు సమర్పించి రశీదు తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి గ్రామసభలకు గ్రామస్తులందరూ, అన్ని శాఖల మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు గాను దుమ్ముగూడెం మండలంలో 6 టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ఠ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో ఉన్న శివాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా జ్యోతిర్లింగ ప్రతిష్ఠాపన కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం 11.39 నిమిషాలకు శివుని యొక్క జన్మనక్షత్రం, శివముక్కోటి సందర్భంగా కాశీ నుండి తీసుకువచ్చిన బ్రహ్మసూత్రం మహిళ కలిగిన 12 శివ జ్యోతి లింగాలను వేదపండితుల మంత్రోచ్ఛరణాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గార్తాన్యాసం, గాతాన్యాసం, రత్నయాసం, యంత్రప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనేకమంది భక్తులు హాజరై ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాలడుగు శివరామకృష్ణ, పద్మజ, ఎం.శివరామకృష్ణ, సరోజిని, బీ.రాంబాబు, వీ.అనిల్, రేణుక, గోగినేని శ్రీనివాస్, బారతి, లక్ష్మీ, విజయకుమారి, వినిల్, వేదపండితులు రాఘవశర్మ, యశ్వంత్‌శర్మ, నూతన శర్మ, జ్యోతి శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పురుషోత్తపట్నంలో జరగాల్సిన రాపత్తు ఉత్సవానికి ఈవో నిరాకరణ

**-భద్రత కల్పించమని అడిగితే స్పందించలేదు .. ఈవో ఎల్.రమాదేవి**

**-వైభవోపేతంగా శ్రీగోవిందామండపంలో రాపత్తు ఉత్సవం**

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 23వ తేదీ శనివారం రాత్రి 8 గంటల నుండి శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవాలు(రాపత్తు ఉత్సవాలు) ఘనంగా ప్రారంభమయ్యాయి. కాగా బుధవారం శ్రీస్వామి వారు పురుషోత్తపట్నంలోని దమ్మక్క మండపంలో స్వామి వారికి సేవ జరగాల్సి ఉండగా అక్టోబర్ 22వ తేదీన ఆదివారం దేవస్థాన భూముల వివాదంలో పురుషోత్తమట్నం గ్రామస్తులకు, రామాలయం అధికారులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. రామాలయ భూములను అక్రమించిన కొందరు



ఆక్రమణదారులు దేవస్థాన అధికారులు,అర్చకుల బట్టలు చింపి ... యజ్ఞోపవీతాలు తెంచి రాళ్ళతో సైతం దాడులకు దిగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రాపత్తు ఉత్సవంలో భాగంగా దేవస్థాన అధికారులు పురుషోత్తపట్నం వెళితే మళ్ళీ ఘర్షణ వాతావరణం పునరావృతం అవుతుందని, దీంతో రాపత్తు సేవను విరమించుకుంటున్నామని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి బుధవారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. దేవస్థానం అధికారులకు భద్రత కల్పించాల్సిందిగా అడగగా పురుషోత్తపట్నం గ్రామ పెద్దలు కానీ, అక్కడి అధికారులు కానీ స్పందించలేదని, అందుకే ఈ ఉత్సవాన్ని విరమించుకున్నామని ఆమె పాత్రికేయులకు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఏఈవోలు ఏ.శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, దేవస్థాన స్థానాచార్యులు స్థలశాయి, ప్రధానఅర్చకులు రామం తదితరులు పాల్గొన్నారు.

**-బుధవారం తాతగుడిలో రాపత్తు ఉత్సవం**

బుధవారం పురుషోత్తపట్నంలో నిర్వహించాల్సిన రాపత్తు ఉత్సవాన్ని మంగళవారం నిర్వహించిన శ్రీగోవింద మండపం (తాతగుడి)లోనే బుధవారం కూడా ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారు రాపతోత్సవాలలో భాగంగా భక్తుల కోలాటాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిలో ఆశీనులై శ్రీగోవింద మండపం (తాతగుడి) వద్దకు స్వయంగా పయనమై ప్రత్యేక సేవలు పొందారు. శ్రీస్వామి వారు శ్రీరంగనాథస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీగోవింద మండపం సిబ్బంది శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం రాపత్తు ఉత్సవాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులందరికీ ప్రసాద నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో బోనాల గోపాలం,కుసుమ దంపతులు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారి రాపత్తు ఉత్సవం నేడు పునర్వసు మండపంలో జరగనుంది.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## శ్రీనృసింహ సేవా వాహిని సేవా నిరతి

**-మంటల్లో కాలి గాయాల పాలైన మూగ బిడ్డకు అండగా నిలిచిన వైనం**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:*

ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆపద అంటే వినిపించే స్వరం నృసింహ సేవా వాహిని. బుధవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బక్క చింతలపల్లి గ్రామానికి చెందిన పసుల రజిత(11) సంవత్సరాల ఈ పాప పుట్టుమూగ, మాటలు రావు రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా చలి తీవ్రత అధికంగా ఉంటుంది. ఎక్కడ చూసినా చలి మంటలు వేసుకొని ఉంటున్న ఈ తరుణంలో ఆ చలి మంటలే ఓ పసిబిడ్డను గాయాల పాలు చేసింది. వివరాలలోకి వెళితే .. రెండు రోజుల క్రితం చిన్నారి రజిత కుటుంబం ఇంటిముందు చలిమంట వేశారు. కొంత సమయం తరువాత పాపను మంట దగ్గరలో కూర్చోబెట్టి తల్లి ఇంట్లో పని చేసుకుంటున్న సందర్భంలో అకస్మాత్తుగా మంటలు ఎగిసి పాప డ్రెస్‌కు అంటుకున్నాయి. మంట్లో కాలిపోతున్నానని కనీసం గట్టిగా అరవడానికి కూడా మాటలు రాని ఆ పసిబిడ్డ బాధను మౌనంగా భరించి ంది. మంటలతో ఇంటి గుమ్మంలోకి వెళ్లేలోగా సగానికి పైగా శరీరమం తా కాలిపో యింది. మాటలు రాని ఆ బిడ్డ పడుతున్న నరకయాతన అంతా ఇంతా కాదు. కనీసం ఆస్పత్రికి తీసుకువెళ్లి చూపించే స్థితి ఆ తల్లిదండ్రుల దగ్గర లేదు. చేతిలో చిల్లి గవ్వ లేక రెక్కాడితే దొక్కాడని ఆ నిరుపేద తల్లిదండ్రులు రోదన తమ బిడ్డ కొరకై



పడుతున్న మనోవేదన మన్యంలో ఎన్నో సేవలు చేస్తున్న నృసింహ సేవా వాహిని దృష్టికి ఓ భక్తుడు తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి తక్షణ సహాయంగా సంస్థ సభ్యుల సహకారంతో చిన్నారికి రూ.21వేలు వైద్య ఖర్చులకు అందించి ఆ ఇంటికి పెద్ద కొడుకుగా భుజం కాశాడు. అలానే ఇంకా అవకాశం ఉన్నంత వరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా కల్పించారు. ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపుతూ ఆపద అంటే కన్న తండ్రిలా సహకారం అందిస్తున్న డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి చేస్తున్న సేవలను మన్యం వాసులు కొనియాడుతున్నారు.

# పల్లెల్లో ప్రతి కుటుంబానికి దరఖాస్తులు చేరాలి

**అర్హులైన ప్రతి ఒక్కరి దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించాలి- వంద కుటుంబాలను ఒక్క అధికారిని నియామకం**

### అధికారుల సమీక్ష సమావేశంలో ఆర్డీవో గణేష్ వెల్లడి

చింతకాని, డిసెంబర్ 27, ప్రభాతవార్త : గ్రామాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6గ్యారంటీల స్కీం దరఖాస్తులు అందేలా ఏర్పాట్లు చేయాలని మధిర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ జి గణేష్ బుధవారం వెల్లడించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులపై ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి గణేష్ మాట్లాడుతూ.... రాష్ట్రప్రభుత్వం



ప్రవేశపెడుతున్న 6గ్యారంటీల స్కీం దరఖాస్తులను ప్రతి ఒక్కరికి చేరాలని అదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరి దగ్గర నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో కౌంటర్లో ఏర్పాటు చేసి ఎటువంటి అవాంతరాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని దరఖాస్తులను స్వీకరించాలని ఆయన అన్నారు. ప్రతి కుటుంబానికి ఒక అధికారిని నియమించడం జరుగుతుందని, మండలంలో 2టీములుగా ఏర్పడి ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఈ ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, దీనిని ప్రతి ఒక్కరు విజయవంతం చేయవల్సిందిగా ఆయన కోరారు. గ్రామ సభలు గ్రామాల్లో నిర్వహించేటప్పుడు ముందస్తుగానే చాటింపు ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి సతీష్, తహాశీల్దార్ రమేష్, ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలు విరివిగా ప్రచార చేయాలి: ఎంపీపీ

చింతకాని,డిసెంబర్ 27, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 6గ్యారంటీల సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఎంపీపీ కోపూరు పూర్ణయ్య బుధవారం తెలిపారు. మండల కేంద్రమైన చింతకానిలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పూర్ణయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనతో ప్రజల్లోకి వస్తుందని, ప్రజా అభివృద్ధి లక్ష్యంగా పనిచేసేందుకు అనేక అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన రీతిగా 6గ్యారంటీల స్కీంను మహాలక్ష్మీ పథకం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి,చేయూత పథకం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ నెల 28 నుంచి జనవరి 6వరకు జరుగుతాయన్నారు. గ్రామాల్లో అధికారులు గ్రామ సభల ద్వారా ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం అభివృద్ధి చేయకపోగా అరాచక పాలన కొనసాగించిందని, అలాంటి అరాచక పాలనను అంతమొందించి నూతన వరవడితో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నబోయిన గోపి, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, యువజన విభాగం అధ్యక్షులు బండెల నాగార్జున మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ పాషా, నాయకులు సట్టు వెంకటేశ్వర్లు, ఆవుల నాగేశ్వరరావు, సర్పంచులు నారపోగు కొండల రావు, షేక్ ఆదం, సాహెబ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి...

### ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

చింతకాని,డిసెంబర్ 27, ప్రభాతవార్త : తెలంగాణ కోసం 60ఏళ్ళ పోరాటం, 16ఏండ్ల నిర్మాణాత్మక పోరాటం, 6ఏండ్ల వెల్లువల ప్రత్యేక తెలంగాన రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రాంతంలో అన్ని వర్గాలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని అటువంటి పోరాట యోధులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజాపంధ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు నివాసంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ... అసమాన త్యాగాలు, జైలు, లాఠీచార్జీలు, విద్యార్థి బలిదానాలతో తెలంగాణ సాధించడం జరిగిందని, అలా సాధించిన తెలంగాణలో సంవత్సరాలుగా జీవితాలు దార పోసారని, అలాంటి ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమ నాయకుడైన కేసీరాన పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. నేటికి అనేక మంది ఉద్యమకారులు కేసులతో కోర్టు చుట్టు




తిరుగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులపై కేసులు ఎత్తివేసి వారి సంక్షేమ కోసం ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన సూచన చేశారు. ఉద్యమకారులకు ఇచ్చే ఇండ్ల స్థలాలో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 3,4,5వ తేదీలలో ఖమ్మంలో 3విప్లవ పార్టీల ఐక్యత మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు వేలాది మంది రైతు కూలీలు హాజరవుతున్నారని వివరించారు. ఈ ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. 6గ్యారంటీలు అమలుకు లేనిపోని కొరలు పెట్టి పేదలకు అన్యాయం చేయవద్దని సాచిరేషన్ పద్ధతిలో పేదలందరినీ, అర్హతలను అందరినీ పూనుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన సూచన చేశారు. కేసీఆర్ నియంతృత్వ వైఖరికి వ్యతిరేకంగా తెలంగాణలో గడిచిన ఎన్నికలలో ఒక్కసారి కూడా కాంగ్రెస్‌కు ఓటు వేయని వారు చాలా మంది ఈసారి కాంగ్రెస్‌కు ఓటేశారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రజాస్వామ్యంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, జిల్లా నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ, డివిన్ నాయకులు రాయల రవికుమార్, శోభ, పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి బి వెంకటేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ యంగల దయామణి

బోనకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : గ్రామ పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలకోట సర్పంచ్ యంగల దయామణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయ దం శుభ పరిణామమన్నారు. జనవరి 3వ తేదీన గ్రామంలో గ్రామ సభ నిర్వహించి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, చేయూత ఐదు గ్యారంటీ పథకాలకు సంబంధించి అర్హులైన పేదల నుంచి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ యంగల దయామణి, ఉప సర్పంచ్ హరిత తెలిపారు.






# ఆరు గ్యారంటీలపై అవగాహన సదస్సు



ఎర్రుపాలెం,డిసెంబర్ 27, ప్రభాతవార్త : మండల స్పెషల్ ఆఫీసర్ వేణుమనోహర్, మండల పరిషత్ అధ్యక్షులు దేవరకొండ శిరీషల అధ్యక్షతన ప్రత్యేక ఆహ్వానితులు జడ్పీటీసీ శీలం కవిత ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తూ దీనిలో ఎర్రుపాలెం మండలంలో 11పంచాయితీలలో ఈ నెల 28 నుండి జనవరి 6వరకు ప్రజల దగ్గర నుండి 6గ్యారంటీలకు సంబంధించిన ధరఖాస్తు ఫారాలను స్వీకరించడం కోసం హాజరైన అదికారులకు, ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ ప్రజా పాలన ధరఖాస్తుల్లో మాహాలక్ష్మీ, రైతు భరోసా , ఇందిరమ్మ ఇండ్ల పథకం , గృహ జ్యోతి పథకం, చేయూత పథకంలకు మల్టీ ధరఖాస్తును సేకరించనట్లుగా తెలిపారు. ఈ ధరఖాస్తును గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సిబ్బంది చేత ధరఖాస్తులను ప్రతి ఇంటికి పంపించబడునని తెలిపారు. ఎవరికైన ధరఖాస్తు పూర్తి చేయడం రాకపోతే సంబంధిత అంగన్వాడీ టీచర్, ఐక్యత సిబ్బంది పూర్తి చేయడం జరుగుతుంది. అట్టి ధరఖాస్తులను గ్రామ సభలలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అదికారి బెక్కంటి శ్రీనివాసరావు, తహాశీల్దార్ ఉషాశారద, మండల పంచాయితీ అదికారి గంధం శ్రీలక్ష్మీ, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, మండలాధికారులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఫిజియోథెరపి వైద్య శిబిరం



చింతకాని,డిసెంబర్ 27, ప్రభాతవార్త : మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల దివ్యాంగబాల బాలికల భవిత కేంద్రంలో చిన్నారుల ఉచిత ఫిజియోథెరపి వైద్య శిబిరం బుధవారం విజయవంతమైంది. చింతకాని మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల (0–18) 18సంవత్సరాల ఓపు వయస్సు కలిగిన శారీరక దివ్యాంగ చిన్నారులకు, పుట్టుకతో శరీర వైకల్యం గల చిన్నారులకు పాక్షిక పక్షపాత సమస్య వలన కూర్చోవడంలోను, నడవడంలోనూ నిలబడడంలోనూ, శరీరంలోని కండరాల మధ్య సరియైన సమన్వయం లేకపోవడం వల్ల, తన పనులు తాను చేసుకోవడంలో ఇబ్బంది పడే చిన్నారులకు, మండల విద్యాశాఖాధికారి మోదుగు శాంసన్ పర్యవేక్షణలో ఉచితంగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ వారి సహాయ సహకారంతో లచ్చగూడెం గ్రామంలోని హైస్కూల్ ప్రాంగణంలోని భవిత కేంద్రంలో శిబిరాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు ఫిజియోథెరపి వైద్యురాలు డా॥ జి వసంత, మండల దివ్యాంగ చిన్నారుల సమన్వయ కర్తలు, కవికొండల శ్రీనివాస్, కృష్ణారావు, ఐఈఆర్‌పి భూక్యాదస్లీ, కేర్ గివర్ ఏ లలితకుమారి, అంగన్వాడీ ఆయా లచ్చమ్మ.లు పాల్గొన్నారు. చిన్నారి దివ్యాంగ బాల బాలికలకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని పథకాల గురించి మరింత సమాచార కొరకు ఈ క్రింది వారిని సంప్రదివాలని కెఎస్ కృష్ణారావు...6302504068, బి దస్లీ... 9701611706, డా॥ జి వసంత... 9608608929లను సంప్రదించాలన్నారు.




# సమస్యలు లేని మున్సిపాలిటీని నిర్మించుకుందాం

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



*కొత్తగూడెం, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):*
సమస్యలు లేని మున్సిపాలిటీగా కొత్తగూడెం పట్టణాన్ని నిర్మించుకుందామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ... పట్టణ ప్రజలు ప్రధానంగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అన్వేషించాలని సూచించారు. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, అంతర్గత రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాల లాంటి సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గం తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వార్డుల్లో బస్తీల్లో నిర్వహించే వార్డు సభలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ అర్జున్, మున్సిపల్ కమిషనర్ రఘు, ఎంఆర్వో పుల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రౌడీయిజం చెలాయిస్తే రౌడీషిట్ తెరుస్తాం

**- త్రీటౌన్ సీఐ మురళి**

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):*



రౌడీయిజం చెలాయిస్తే రౌడీషీట్ తెరుస్తామని త్రీటౌన్ ఎస్‌హెచ్‌వో మురళి అన్నారు. వ్యక్తిగత కక్షలతో ముఠా ఘర్షణలు చేస్తున్న యువకులను ఉపేక్షించేది ఉండదని స్పష్టం చేశారు. ఈ నెల 23వ తేదీన యువకుడిని కిడ్నాప్ చేసి విపరీతంగా కొట్టి గాయపర్చిన 12 మంది యువకులను బుధవారం అరెస్టు చేశారు. లక్ష్మీదేవిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ సాయిచంద్రకు గత నెల రోజుల క్రితం బాబూక్యాంప్ ఏరియాకు చెందిన కొందరు యువకులతో గొడవ జరిగింది. ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని కక్ష పెంచుకున్న యువకులు ఈ నెల 23న రైల్వే స్టేషన్ వదనద ఉన్న సాయిచంద్రతో గొడవపెట్టుకొని కొట్టారు. అంతటితో ఆగకుండా అక్కడ నుంచి కిడ్నాప్ చేసి రామవరంలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి తీవ్రంగా కొట్టారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టిన పోలీసులు దాడికి పాల్పడిన రాజు, ప్రణీత్, రాహుల్, శశికుమార్, ప్రేంకుమార్, గౌతమ్, అక్షయ్, ఉదయ్‌కిరణ్, సతీష్ కుమార్,జయసూర్య, శివకుమార్, సాయి, కిరణ్‌లను అరెస్టు చేశారు.

## ఏఐటీయూసీని ఆదరించిన కార్మికులకు అభినందనలు తెలిపిన కూనంనేని

*కొత్తగూడెం, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):*



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ ని ఆదరించి కార్మిక వర్గానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అభినందనలు తెలిపారు. ఏరియా, కార్పోరేట్‌లోని పోలింగ్ బూత్‌లను సందర్శించి ఎన్నికల ప్రక్రియను వారు పర్యవేక్షించి ప్రచారం చేశారు. గతంలో గుర్తింపు సంఘంగా పనిచేసిన టీబీజీకేఎస్ యాజమాన్య సంఘంగానే పనిచేసిందని, కార్మిక కష్టార్జితాన్ని ప్రభుత్వానికి దోచిపెట్టిందని ఆరోపించారు. ఏఐటీయూసీ వైపు మొగ్గ చూపాలని కోరారు. సీపీఐ, ఏఐటీయూసీ శ్రేణులు పాల్గొన్నారు.

## దాసా సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో వార్షికోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):*



దాసా సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో రాధాకృష్ణ కోలాట బృందం ఏర్పాటు చేసి 8 సంవత్సరాలు పూర్తి అయి తొమ్మిదో సంవత్సరంలో అడుగిడుతున్న శుభ సందర్భంగా బుధవారం సాయంత్రం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని ఆ సంస్థ అధ్యక్షురాలు మారబోయిన పద్మ గృహంలో కోలాట బృంద మహిళలందరూ కేక్ కట్ చేశారు. కోలాట బృంద గురువు వాసు, మానుబోలు అనిత, బాపట్ల ప్రభావతి, పోలుదాసు శిల్ప, సునీత, వసంత, కోమల, లలిత, జ్యోతి, ప్రమీల, కన్య, అరుణ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ల దాడి

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 27 - (ప్రభాతవార్త):*



కొత్తగూడెం నుంచి ఖమ్మం తిరిగే ఆర్టీసీ ఆర్డినరీ బస్సులో మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల సమయంలో కొత్తగూడెం నుంచి ఖమ్మం వెళ్తుంగా కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో బస్సు డ్రైవర్ కంభం నాగరాజు బస్సు ఆపి ప్రయాణీకులను ఎక్కించుచుండగా కొంత మంది ఆటో డ్రైవర్లు బస్సును అడ్డం తిరిగి డ్రైవర్‌పైకి దాడికి దిగారు. డ్రైవర్ సీట్‌లో కూర్చుండగా కింద ఆటో డ్రైవర్లు వాటర్ బాటిల్‌లో నీళ్లు పోశారు. తర్వాత డ్రైవర్‌ను కిందికి దించి దుర్భాషలాడుతూ కొట్టడం జరిగింది. కండక్టర్ సరస్వతిని, బస్సులో ఉన్న ప్రయాణీకులు ఆటో డ్రైవర్‌ను ఆపుతున్నా ఆగకుండా బస్సు డ్రైవర్‌పైకి దాడికి దిగారు. ఈ ఘటనపై కొత్తగూడెం వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు. టీఎస్ 28 టీ8902 నంబర్ గల ఆటోలో వచ్చి దాడి చేయడం జరిగిందని, ఆర్టీసీలో ప్రజలకు సేవ చేస్తుండగా మాపై దాడులు జరుగుతున్నాయని ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జరిగిన సంఘటనపై కొత్తగూడెం డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆటో డ్రైవర్లపై ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటన మరోసారి జరగకుండా చూడాలని పోలీస్ అధికారులకు చెప్పారు.

## జోనల్‌స్థాయి క్రీడల్లో రెడ్యాల ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్27,(ప్రభాతవార్త*
ఈ నెల 20,21,22 తేదీల్లో ఐటిడిఏ ఏటూరునాగారం కొమురంభీం మిని స్టేడియంలో జరిగిన జోనల్‌స్థాయి క్రీడలు అండర్-14,అండర్-17 విభాగాలలో మండలంలోని రెడ్యాల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాలలో జె.వందు 10వ తరగతి, బి.సింహాద్రి, ఎం.విఘ్నేష్‌లు క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్-14విభాగంలో కె.సంతోష్ 8వ తరగతి ఖో-ఖో విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ప్రతి యేడాది పాఠశాల నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సుమారు 10మంది పాల్గొంటున్నట్లు హెచ్.ఎం తెలిపారు. విద్యార్థుల ఎంపికలో మంచి శిక్షణ ఇచ్చిన పిడి డి.మోహన్‌నాయక్, పిఈటి ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు కె.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు హిరాసింగ్, వెంకన్న, సదర్, కిషన్, వెంకటలక్ష్మిలు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు వచ్చేనెల 4 నుండి 6వరకు భద్రాచలంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఐటిడిఏ అక్షిత్, జిల్లా డిడి ఎర్రయ్య, ఎటిడివో సత్యవతిలు అభినందించారు. ఇకముందుకూడా జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.

## మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు

**కమిషనర్‌ను మందలించిన ఎమ్మెల్యే**

*సత్తుపల్లి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):*



ప్రజాపాలన గ్రామ సభలు విజయవంతం చేయాలని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్‌కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల మరియు కౌన్సిలర్ల సమీక్ష సమావేశం అనంతరం ఎమ్మెల్యే డా . రాఘమయి దయానంద్ సమక్షంలో కౌన్సిలర్లు పలువురు కమిషనర్ కోదూరు సుజాతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ముందుగా కౌన్సిలర్ మందపాటి పద్మావతి జ్యోతి కౌన్సిల్ సమావేశం అని ఈ రోజు చెప్పి ప్రజా పాలన గ్రామ సభలని సమావేశంలో చెప్పడం జరిగిందని, కౌన్సిలర్‌కు సరైన జవాబుదారిగా ఉండటంలేదని వేదికమీద ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా చేశారని, కార్యాలయంలో పలు గదులను ఎమ్మెల్యేకు చూపించి కమిషనర్ తీరుపై మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజ లారాణి, దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి రవీంధర్ రెడ్డి, గ్రాండ్ మౌలాలీలు కమిషనర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కార్యాలయానికి ఎప్పుడు వచ్చినా మమ్ములను లెక్క చేయడం లేదని, సామాన్యులకన్నా హీనంగా చూశారని వారు వాపోయారు. వైస్‌చైర్ పర్సన్ అయిన నన్ను ప్రభుత్వం నెలకు రూ. 6 వేలు గౌరవ వేతనం ఇస్తున్నప్పటికీ సమావేశాలలో వేదిక పైకి పిలవకుండా అవమాన పరిచారని ఇది పద్దతేనా అని సుజలారాణి ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ఎమ్మెల్యే డా. రాఘమయి జోక్యం చేసుకొని ప్రజలకు న్యాయ బద్దమైన, పారదర్శకమన పాలన అందించాలని ప్రజల నుండి విమర్శలు రాకుండా చూసుకోవాలని ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైనప్పటికి గత పాలకుల చిత్ర పటాలు ఉండటం పట్ల ఎమ్మెల్యే రాఘమయి కమిషనర్‌ను మందలించారు. కార్యాలయంలో పని చేసే సిబ్బంది వివరాలు తనకు అందజేయాలని, కార్యాయలంలో ఏ ఏ పనులు జరుగుతున్నాయి, ఎంత మంది సిబ్బంది ఉన్నారు. ఎంత మందికి జీతాలు అందిస్తున్నార తదితర వివాలను అందించాలని కమిషనర్‌కు సూచించారు. మళ్లీ కార్యాలయానికి వచ్చే సమయానికి మీపై ఏ ఫిర్యాదులు రాకుండా మంచి పాలన అందించాలని కమిషనర్‌కు ఆమె సూచించారు.



# దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**




చండ్రుగొండ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త: దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రతి కాంగ్రెస్ కార్యకరనత సైనికుడిలా పనిచేయాలని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అమ్మా ఫౌండేషన్ అధ్యక్షురాలు మల్లు నందిని అన్నారు. చండ్రుగొండలోని రైతు వేదిక భవనంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్‌ని వారు కట్ చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వాన్ని గద్దె దించినట్లుగానే కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. దేశంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయాలన్నారు. హైకమాండ్ ఆదేశిస్తే తాను ఖమ్మం ఎంపీగా పోటీ చేస్తానని మల్లు నందిని అన్నారు. ఖమ్మం జిల్లాని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యక్రమాలు చేస్తున్న మల్లు నందినిని ప్రజలు ఆశీర్వదించాలని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. కొదుమూరి దయాకర్, గోవిందరెడ్డి, సంకా శంకర్, బొర్రా సురేష్, గుగులోత్ బాబు, కృష్ణవేణి, విజయలక్ష్మీ, దేవీ, ప్రసన్న, మోత్కూరి ధర్మారావు, పేటేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## ఆశ్రమ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు

పాల్వంచ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:



పాల్వంచలోని భద్రాచలం రోడ్‌లో ఉన్న ఆశ్రమ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు కలిసి ఈ విషయాన్ని వాసవీ క్లబ్ ప్రతినిధులకు తెలుపగా వారు స్పందించి రూ.1.20 లక్షల వ్యయంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. దోసపాటి వెంకటేశ్వరరావు, దారా నరసింహారావు, చలువాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మీ, ఇందిరా, గుబ్బ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మండల పూజా మహోత్సవాలు

**- హోమగుండం కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు**

పాల్వంచ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:



అయ్యప్పస్వామి మండల పూజా మహోత్సవాలు, హోమగుండం కార్యక్రమాలను మంగళవారం రాత్రి నిర్వహించారు. పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మండల పూజను ఘనంగా నిర్వహించగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఆలయ పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పలు అగ్ని పునీతులు అయిన అనంతరం అయ్యప్పల భజన, పాటలతో అక్కడి ప్రాంగణం స్వామివారి నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మేడిది సంతోష్‌గౌడ్, మిర్యాల కమలాకర్, కాల్వ భాస్కర్, నాగేంద్ర స్వామి, రాజలింగం స్వాములు పాల్గొన్నారు.

## నేరుగా వచ్చి కేవైసీ చేస్తాం... ఆందోళన చెందవద్దు

పాల్వంచ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణంలోని ప్రశాంతికాలనీలో నిర్వహించిన ఈ కేవైసీని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా పూర్తి చేస్తామని పౌర సరఫరాలసంస్థ గ్యాస్ ఆఫీస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ అన్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, నేరుగా వచ్చి కేవైసీ చేస్తామని, ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు. పాల్వంచలో 26 వేల కనెక్షన్లు ఉన్నాయని, ఇప్పటి వరకు 6 వేల కనెక్షన్లు పూర్తి చేశామని, మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రజలు ఆఫీసుల వద్దకు వచ్చి ఇబ్బందులు పడకూడదని అన్నారు.



## గుండెపోటుతో రైతు మృతి

చండ్రుగొండ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన చండ్రుగొండలోని శ్రీనగర్‌కాలనీకి చెందిన రైతు, ఎంఆర్‌పీఎస్ నాయకుడు పెంబుల సీతారాములు (45) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. ఆయనకు భార్య జమలమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, భోజ్యా నాయక్, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు మధు, వివిధ రాజకీయ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ఉప మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్‌గా ప్రకటించాలి

జూలూరుపాడు, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:




మండల కేంద్రమైన జూలూరుపాడులోని ఉప మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్‌గా ప్రకటించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. మార్కెట్‌లో మరుగుదొడ్లు నిర్మించాలని, మ ంచినీటి సౌకర్యం కల్పించాలని, మార్కెట్ యార్డు నుంచి కోట్ల రూపాయలు ఏన్మూరు మార్కెట్‌కి సెస్ రూపంలో వస్తున్నా కానీ జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డుపైన మార్కెట్ అధికారులు సవతి తల్లి ప్రేమను చూపెడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ ధర్మ, ఏదులాపురం గోపాలరావు, రాజశేఖర్, లింగాల వీరభద్రం, సోడా నరసారావులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలపై సమావేశం

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 27 - ప్రభాతవార్త: మండలంలోని లోతువాగు గ్రామ పంచాయతీ రైతువేదికలో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ భూక్యా సోనా పాల్గొని ప్రజాపాలన దరఖాస్తులను ఆవిష్కరించారు. అధికారులు సమన్వయంతో లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించుకోవాలని లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, గ్రామస్థాయి, మండల స్థాయి అధికారులు చూడాలని ముందు రోజే టంకా కొట్టించి లబ్దిదారులకు దరఖాస్తులు అందించాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపీవో శ్రీనివాస్, ఎస్సై సంతోష్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికల బూత్‌ల వద్ద సీఐటీయూ విస్తృత ప్రచారం

కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:




బుధవారం జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల వదనద సీఐటీయూ శ్రేణులు టెంట్‌లు వేసుకొని బహిరంగంగా కార్మికులను కలుసుకొని ఉదయించే సూర్యుడి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బొగ్గు బావుల వద్ద, వివిధ సింగరేణి డిపార్ట్‌మెంట్‌ల వద్ద భారీగా సీఐటీయూ శ్రేణులు చేరుకొని ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ బూత్‌ల వద్ద ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మందా నరసింహారావు, ఏజే రమేష్‌లు ఎన్నికల సర్వే పరిశీలిస్తూ బూత్‌ల వద్ద కార్మికులను కలుసుకోవడం జరిగింది.

## సింగరేణి ఎన్నికల సందర్భంగా ప్రచారం చేసిన కొత్వాల

పాల్వంచ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త: బుధవారం సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా కొత్తగూడెంలో సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని ప్రధాన కార్యాలయం, మెయిన్ వర్క్‌షాప్, మెయిన్ ఆస్పత్రి ప్రాంతాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడు పోరాడేది కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్‌టీయూసీ ఒక్కటేనని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కార్మిక సమస్యల పరిష్కారం ఐఎన్‌టీయూసీ వల్ల సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జలీల్, నూకల రంగారావు, కొండం వెంకన్న, బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, కందుకూరి రాము, మాలోత్ కోటి, భట్టు మురళి, చాంద్‌పాషా, వీరు నాయక్‌లు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియాలో పోలింగ్ 97.06శాతం నమోదు





## -సింగరేణి ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27 ః సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగ్గా ఏరియాలో 97.06శాతం నమోదైంది. ఏరియాలో మొత్తం 2,450 మంది కార్మికులకు గాను 7 పోలింగ్ కేంద్రాల్లో 2,378 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మణుగూరు ఏరియాలో 1. పీకేఓసీ-2లో 639 ఓట్లకు గాను 619(96.87 శాతం), 2.మణుగూరు పీకేఓసీ-2లో 489ఓట్లకు గాను 474(96.93), 3.కేసీహెచ్‌పీలో 426ఓట్లకు గాను 418(98.12), 4.పీకేఓసీ-4లో 193ఓట్లకు గాను 192(99.48), 5.కేపీయూజీలో 254ఓట్లకు గాను 242(95.28), 6.జీఎం ఆఫీసులో 260 ఓట్లకు గాను 248 (95.38), 7.మణుగూరు ఓసీలో 189 ఓట్లకు గాను 185(97.88) ఓటు హక్కు నమోదైంది. ఈఎన్నికల్లో 13 కార్మిక సంఘాలు బరిలో నిలిచాయి. ఆయా యూనియన్లకు అనుబంధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూనియన్ల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల సమీపంలో పర్యటించి కార్మికులను కలుసుకుని పోలింగ్ సరళిని పరిశీలించారు. ఏఐటీయూసీ, టీబీజీకేఎస్, ఐఎన్‌టీయూసీల ప్రధాన సంఘాల మధ్య హోరాహోరి పోరుఉన్నట్లు తెలుస్తుంది. రాత్రి 7 గంటల తర్వాత లెక్కింపు ప్రారంభమైంది. ఫలితం రాత్రి వెల్లడికానుంది.

### పటిష్ట పోలీసు భద్రత...

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను బుధవారం పటిష్ట పోలీసు భద్రత నడుమ నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ



రాఘువేంద్రరావు పర్యవేక్షణలో ఏరియాలోని 7 పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత విధానంతో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఏరియాలో ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, 20 హెచ్‌సీలు, పీసీలతోపాటు టీఎస్ ఎస్పి నాలుగు సెక్షన్లతో బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.



## తెలుగు మహాసభల గోడపత్రికలు ఆవిష్కరించిన డీఎస్పీ

కొత్తగూడెం, డిసెంబర్ 27 – ప్రభాతవార్త: అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రికను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆవిష్కరించారు. 2024 జనవరి 5,6,7 తేదీల్లో ఏపీలోని రాజమండ్రిలో ఆంధ్రా సారస్వత పరిషత్ చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహసభల సంచాలకులు గజల్ కవి రాజేష్, ప్రముఖ రచయిత, దర్శకులు కొత్తపల్లి శేషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కోరుకునే విధంగా ప్రభుత్వ పాలన

**-ప్రజలకు ఆరు గ్యారంటీలు అమలుకు చర్యలు**

**-నిరుపేదల ఇంటివద్దకే ప్రభుత్వ పథకాలు**

**-ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ధరఖాస్తుల స్వీకరణ**

**-పినపాక నియోజకవర్గ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27 ః ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందని, ప్రజలు కోరుకున్న విధంగా ప్రభుత్వ పాలన ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 6 గ్యారంటీలు వంద రోజుల్లో అమలుకు చర్యలు తీసుకుంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన అమలుపై పినపాక నియోజకవర్గ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించే విధంగా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభల్లో 6 గ్యారంటీలు అమలుకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. నిరుపేదల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలు రానున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా అధికారులు ధరఖాస్తులు స్వీకరించనున్నారన్నారు. ప్రజలు మెచ్చే విధంగా ప్రజాపాలన కార్యక్రమం ధరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనేదే తమ అభిమతమని అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయం జ్యోతిప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు. అనంతరం అధికారులు ఎమ్మెల్యే పాయంను ఘనంగా సన్మానించారు ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం, డిసెంబర్ 27 – ప్రభాతవార్త: ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. కార్యక్రమం నిర్వహణపై బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభించడఆనికి ముందు సీఎం సందేశం సభలో చదివి వినిపించాలని చెప్పారు. కార్యక్రమంలో ధరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన ప్రజలతో అధికారులు మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని చెప్పారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈ ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం ఆరు గ్యారెంటీలైన మహాలక్ష్మీ, గృహలక్ష్మీ, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ, ఇండ్లకు సంబంధించిన ధరఖాస్తుల స్వీకరిస్తామని అన్నారు. వచ్చే నెల 6వ తేదీ వరకు కొనసాగే ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలతో మమేకమైన సమన్వయంతో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ప్రతీ ధరఖాస్తుకు ధరఖాస్తు నంబర్ నమోదు చేయాలని అలాగే ప్రతీ ధరఖాస్తుకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.



## ప్రజల నుంచి దరఖాస్తులకు అదనంగా డబ్బులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు



**- మణుగూరు మండల అధికారులు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27 ః ఈ నెల 28 నుండి జనవరి 6వరకు జరగనున్న ప్రజాపాలన లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయ్యే 6 గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి ధరఖాస్తుల కోసం అదనంగా డబ్బులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు సీఐ ఎ.రమాకాంత్, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో కె.చంద్రమౌళిలు అన్నారు. మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల పరిషత్, రెవెన్యూ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజలు ధరఖాస్తులకు ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో జరిగే గ్రామసభకు ఒక్క రోజు ముందే అధికారులు ఇంటింటికి తిరిగి వారికి అవసరమైన ధరఖాస్తులు అందజేస్తారన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుండి, మీ సేవా కేంద్రాల వద్ద, జిరాక్స్ సెంటర్లలో అధిక డబ్బులు చెల్లించి ధరఖాస్తు పత్రాలు తీసుకోవద్దన్నారు. జిరాక్స్ సెంటర్లు, ఫొటో గ్రాఫర్లు దీనిని అధునుగా భావించి ప్రజల నుండి అధికంగా డబ్బులు వసూళ్లు చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖలు అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# దరఖాస్తు కార్యక్రమంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నందు కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం బుధవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఉప మేయర్ ఫాతిమా జోహారల అధ్యక్షతన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమానికి ఈనెల 28 నుండి 2024 జనవరి 6 వరకు కార్పొరేషన్ పరిధిలో గల 60 డివిజన్‌లలో నిర్ణయించిన తేదీలలో ప్రాంతాల వారీగా దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ అని, మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాల లబ్ధి కొరకు ఈ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తు స్వీకరించబడతాయని తెలిపారు. దరఖాస్తులు చేసిన వారికి రసీదును కూడా తిరిగి అందించడం జరుగుతుందని అన్నారు.

# ఆరు గ్యారంటీలకు నేటి నుంచే దరఖాస్తుల స్వీకరణ

## ప్రజల చెంతకు ప్రజాపాలన జాతరను తలపించనున్న దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం, డిసెంబర్ 27, ప్రభాతవార్త ః రాష్ట్ర ప్రభుత్వం ప్రజల చెంతకు పాలన లక్ష్యంగా 6గ్యారంటీల అమలుకు ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ బుధవారం తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్ళి ఈ నెల 28 నుండి జనవరి 6వరకు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించి, 6గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తు స్వీకరించనున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తులు 27 సాయంత్రానికే ప్రజలకు అందేలా ఏర్పాట్లు చేసినట్లు ఆయనే తెలిపారు. 28న జిల్లాలోని 21మండలాలు, 4మున్సిపాలటీల పరిధిలో 115ప్రదేశాలలో ప్రజాపాలన సభలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పూరించిన దరఖాస్తులు ప్రజాపాలన సభలలో అధికారులకు అందజేయాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన సభలలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు, నీడకు షామియానా, త్రాగునీరు, మౌళిక సదుపాయాలతో పాటు ప్రతి కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రజాపాలన సభలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాల లబ్ధిపొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు సాయంత్రం అందనున్న ప్రజా పాలన దరఖాస్తులు



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: ఆరు గ్యారెంటీల అమలు దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తులు నేటి సాయంత్రం(బుధవారం) ప్రజలకు అందుతాయని డీపీఆర్‌సీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన మీటింగ్, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ఒకే ఫారంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరిస్తామని ఆయన అన్నారు. గురువారం నుండి ప్రారంభం అయ్యే ప్రజా పాలన కార్యరకమంలో గ్రామ, వార్డు సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ, వార్డు సభలు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల, తిరిగి మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జనవరి 6 వరకు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. గ్రామ, వార్డు సభల నిర్వహణ విషయమై ప్రజలకు ముందస్తుగా సమాచారం ఇస్తామని, దరఖాస్తులు పూరించి, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో వార్డు సభలలో సమర్పణకు ప్రజలు సిద్ధంగా ఉండాలని కమిషనర్ కోరారు.




# ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకలను గోర్కి స్కూల్ విద్యార్థిని ఎంపిక

ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 27, ప్రభాతవార్త ః



గోర్కి పబ్లిక్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న గదెపల్లి సాహితి జనవరి 26న ఢిల్లీలో జరగబోయే రిపబ్లిక్ వేడుకలకు ఆర్మీ సి తరుపున ఎన్నికైన శుభ సందర్భంగ పాఠశాల కరస్పాం డెంట్ డా॥ పి గోర్కి, ప్రిన్సిపల్ జోష్, ఎన్‌సీసీ వెన్నెంట్ కల్నల్ నవీన్ యాదవ్, పీఇ స్టాఫ్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాఠశాల సీటీవో మరీదు శ్రీనివాస్‌రావులు అభినందించారు.

# ప్రజలు అధికారులకు సహకరించాలి

## -నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
## -దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం గురువారం నుండి చేపట్టే ప్రజా పాలన గ్రామసదస్సుల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని క్యూ పద్దతి పాటించి అధికారులకు సహకరించాలని దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ దుమ్ముగూడెం మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ సదస్సుల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 28 నుండి జనవరి 6వ తేదీ వరకు జరిగే గ్రామ సదస్సుల్లో ప్రజలు నింపాల్సిన ధరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందిస్తారని, ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దని దుమ్ముగూడెం సీఐ హెచ్చరించారు.

# కాంగ్రెస్ నేతృత్వంలో పామాయిల్ రైతు సంఘం

## పాత కమిటీ రద్దుతో పెద్దఎత్తున పునరేకీకరణ
## ఎంఎల్ఏ అధ్యక్షతన కార్యవర్గానికి కసరత్తు
## ఆయిల్‌ఫెడ్ ఛైర్మన్ స్థానికులకే ఇవ్వాలని డిమాండ్
## సమాఖ్య నిర్ణయాలపై సమగ్ర సమీక్షపై దృష్టి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

పామాయిల్ రైతు సంక్షేమం కోసం అధికార కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో బలమైన సంఘాన్ని ఏర్పాటుచేసేందుకు పావులు కదులుతున్నాయి. గత బిఆర్ఎస్ హయాంలో ఏర్పాటైన అసోసియేషన్ ఆ సర్కార్‌తోనే అంతర్థానమైన క్రమంలో తాజా ఆలోచన పురుడుపోసుకున్నది. ఈ మహత్తర కార్యానికి కొందరు



సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఊపిరులూదుతున్నప్పటికీ, పార్టీల కతీతంగానే కొత్త యూనియన్‌ని స్థాపించాలని కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పామాయిల్ రైతు శ్రమకు తగిన ప్రతిఫలం కానీ, గౌరవం కానీ దక్కడంలేదనేది సగటు కర్షక కుటుంబం చాలా రోజులుగా పడుతున్న ఆవేదన. నిజానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాల కష్టమే సమాఖ్య మనుగడకు, ఆర్థికపరిపుష్టికీ మూలమనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయినా కీలకాంశాల్లో ఈ శ్రమజీవుల ప్రమేయమే లేకుండా, రాజధాని స్థాయిలో అనేక నిర్ణయాలు జరిగిపోవడం పట్ల చాలారోజులుగా లోలోన రగిలిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ కోసం పెట్టిన సమస్త ఖర్చులపై కొత్త సంఘం ఒక శ్వేతపత్రాన్ని కోరే అవకాశం ఉన్నది. ఉత్పత్తిదారుల రెక్కల కష్టపు ఆదాయంతో ఎక్కడో సంబంధం లేని ప్రాంతాల్లో సంక్షేమ కార్యక్రమాలంటూ వెచ్చించడాన్ని కూడా రైతులు ప్రశ్నించేందుకు రంగం సిద్ధమవుతున్నది. ఆయిల్‌ఫెడ్ చట్టంలో అసలు ఇలాంటి వెసులుబాటు ఉన్నదా లేక అధికారముున్నవారు ఎలాంటి నిర్ణయాలైనా తీసుకోవచ్చా అనే కోణంలో వివరాలు కోరనున్నారు.

**సీడ్‌లింగ్ కొనుగోళ్ల షెడ్యూల్‌పై ఆరా :** రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ కోసం కోస్టారికా., ఇండోనేషియా., మలేషియా., వంటి దేశాలకు సీడ్‌లింగ్స్ ఆర్డర్ చేసిన విషయం తెలిసిందే. ఐతే మనవాళ్ళు విదేశాలకు ఎప్పుడు ఇండెంట్ పెట్టారు ? ఇంపోర్ట్ ఎప్పుడు జరిగింది ? ఈ రెండిటిమధ్యన ఎన్నిరోజుల గ్యాప్ ఉన్నది ? వివిధ నర్సరీల్లో మోర్టాలిటీ శాతంతోపాటు, డిస్ట్రిబ్యూషన్ వివరాలు., ప్లాంటింగ్, ప్లాంటింగ్ తరువాత సర్వైవల్ పర్సంటేజ్.,వంటి అంశాలను సేకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి మరో 12రకాల సమస్యలు.,ఫెడరేషన్ నిర్ణయాల్లో అసౌకర్యాలపై సమీక్షించి ఒక నివేదిక నేరుగా ముఖ్యమంత్రికి ఇవ్వాలనే దానిపై చర్చ జరిగింది. సంక్రాంతి తరువాత కొత్త కార్యవర్గం ఏర్పాటుచేసేందుకు వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**ఛైర్మెన్ పదవి స్థానికులకే ఇవ్వాలి : జూపల్లి రమేష్**

ఈ క్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ.,ఈసారి తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ పదవి ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని సీనియర్లకే ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పామాయిల్ విరివిగా పండించే ఈ ప్రాంత వాసులకు సమస్యల పట్ల అవగాహన ఎక్కువగా ఉంటుందని, కాబట్టి ప్రాధాన్యత అనివార్యంగా చూడాలని ఆయన కోరారు.




## బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మధుకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27 :



మణుగూరు మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ బీఎస్పీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఎన్నికైన నడిపింటి మధును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు, పాక వెంకటేశ్వర్లు, బూర్గుల కరుణాకర్, పెరుమాళ్ల మోహన్, ఇసంపల్లి శివ, పీకా మల్లికార్జునరావు, రఫీ, నవాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులు ఉచితంగా అందిస్తాం

### ఎంపిడిఓ చంద్రశేఖర్

పినపాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా తీసుకుంటున్న ప్రజా పాలన డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జరిగే కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులను ప్రజలకు గ్రామ పంచాయతీ నుంచి ఉచితంగా అందిస్తామని పినపాక ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మాట్లాడుతూ పలువురు వ్యాపారులు నకిలీ అప్లికేషన్లను సృష్టించి అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, బుక్‌షాపులో లభించే దరఖాస్తులు చెల్లవని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులు బుక్‌షాప్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జనాభా ప్రాతిపదిక ముందస్తుగా వికలాంగులకు, వృద్దులకు, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

### -108లీటర్ల ఆవుపాలతో ఏకాదశ రుద్రాభిషేకం

పాలకుర్తి, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండల శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బుధవారం మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకంను 108లీటర్ల ఆవుపాలతో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ, వైభవంగా నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

### మండల స్పెషల్ ఆఫీసర్‌గా ఈఈ రాంప్రసాద్

### నాలుగు టీములుగా దరఖాస్తుల స్వీకరణ

పినపాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలని అన్ని గ్రామ పంచాయతీలో నేటినుంచి ప్రజాపాలన కార్యక్రమంలో కొనసాగుతాయని ఎంపిడిఓ చంద్రశేఖర్, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజాపాలన సన్నాహాక సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా మొత్తం నాలుగు టీంలుగా ఏర్పడి ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటారని వారు తెలిపారు. ఆయా టీంలలో ఎంపిడిఓ టీం, ఎంపిఓ టీం, తహసీల్దార్ టీం, అగ్రికల్చర్ ఆఫీసర్ టీం ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారిగా డిఆర్‌డిఏ డిడి మధుసూదన్‌రావు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తు నమూనాను వారు విడుదల చేశారు. గ్రామ సభల్లో దరఖాస్తు ఫారాలు ప్రజల నుంచి ప్రత్యేక కౌంటర్లను జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేసి స్వీకరిస్తారని తెలిపారు. ఎంపిపి, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, అధికారులు, టీం లీడర్లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సమన్వయంతో విజయవంతంగా పని చేయాలని కోరారు.

## ప్రజాపాలనకు అందరూ సహకరించాలి

### ఇ.బయ్యారం ఎస్ఐ నాగుల్ మీరా

పినపాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేసే నేపథ్యంలో ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు నేటినుంచి జనవరి 6 వరకు మండలంలో ప్రజాపాలన కార్యక్రమం అధికారులు నిర్వహించనున్న కార్యక్రమాలకు ఎటువంటి అవాంతరాలు కలిగించకుండా మండల పౌరులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఇ.బయ్యారం ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని వివిధవర్గాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత వంటి పథకాల లబ్ధి పొందేందుకు పంచాయతీల వారీగా ఏర్పాటు చేసే కేంద్రాల్లో నేరుగా వెళ్లి దరఖాస్తులను అందజేయాలని ఆయన సూచించారు. ప్రజా పాలన కార్యక్రమానికి ఆటంకాలు కలిగించడం గాని కార్యక్రమానికి వచ్చే వారికి ఇబ్బందులు కలిగించడం కాని అధికారుల విధులకు ఆటంకం కలిగించడం కాని ఎవరైనా పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## గుడి నిర్మాణానికి విరాళం అందచేత

బచ్చన్నపేట, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :

మండలంలోని బండనాగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి ఎర్రోజు యుగరాజు రూ.50వేల విరాళాన్ని అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ శివరాత్రి రాజనర్సు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే దుర్గామాత ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ నిర్మాణానికి చాలామంది దాతలు సహకరించారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానెపల్లి దేవయ్య, నాయకులు సవాదు మల్లారెడ్డి, ఏల్ల చెంద్రారెడ్డి, రాపెల్లి చక్రపాణి, ఎర్రోజు శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.



## బీఆర్.అంబేద్కర్ సెమిస్టర్ల పరీక్షఫీజు జనవరి 17లోపు చెల్లించాలి

జనగామ టౌన్, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24విద్యాసంవత్సరం సెమిస్టర్లు 3, 5నకు సంబంధించిన పరీక్షలకు సంబంధించిన వివరాలను జనగామ ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య, అంబేద్కర్ విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్ర సమన్వయకర్త అనగాని శ్రీనివాస్ బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు 2023-24విద్యాసంవత్సరం సెమిస్టర్లు 3, 5నకు సంబంధించిన పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు పరీక్ష ఫీజును జనవరి 17లోగా ఆన్‌లైన్‌లో చెల్లించాలని, రూ.500 అపరాధ రుసుముతో జనవరి 23వరకు చెల్లించుకోవచ్చునని, సెమిస్టర్ థర్డ్ పరీక్షలు ఫిబ్రవరి 17, 18,19,20,21,22తేదీలలో నిర్వహించబడునని, ఐదవ సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 27, 28, 29, మార్చి 1, 2, 3తేదీలలో నిర్వహించబడునని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సంబంధించిన అధ్యయన కేంద్రంలో నేరుగా గానీ 7382929687 నంబర్‌ను సంప్రదించగలరని తెలిపరు. గతంలో ట్యూషన్ ఫీజు చెల్లించని వారు ఈనెల 31వరకు చెల్లించే అవకాశం కలదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## ప్రజాపాలనను విజయవంతం చేయాలి

రఘునాథపల్లి, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :



మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ పర్వర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో బుధవారం ప్రజాపాలనపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, మండల లెవల్ ఆఫీసర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28నుంచి వచ్చేనెల 8వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమానికి అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మహాలక్ష్మీ, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల అమలుకోసం దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. 36 గ్రామపంచాయతీల్లో 13602కుటుంబాలకు గాను 130కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ, ఎంపీడీవో హాషీం, తహసీల్దార్ యుగేందర్, స్పెషల్ ఆఫీసర్ రాజేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో ఈనెల 28న హుండీ లెక్కింపు

పాలకుర్తి, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఈనెల 28న గురువారం హుండీ లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన సదస్సు

తరిగొప్పుల, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంపై స్థానిక రైతువేదిక భవనంలో బుధవారం ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అన్ని గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎం.కిష్టయ్య, మండల ప్రత్యేక అధికారి బి.నాగులు, అడిషనల్ అధికారి వై.నర్సయ్య, ఎంపీఓ ఆలం, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రజాపాలన ప్రారంభం

**దళారులను దరిచేరనివ్వకండి : ఎమ్మెల్యే కోరం కనకయ్య**



ఇల్లందు,అర్బన్,డిసెంబర్27, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని నేటి నుంచి జనవరి 6వ తేది వరకు కొనసాగుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి కాశయ్య అధ్యక్షత నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ రూపొందించిన ఆరు గ్యారేంటల సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంచేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో బృందాలుగా ఏర్పడిన అధికారులు సిబ్బంది,ప్రజలకు ఉచితంగ దరఖాస్తులుఅందజేసి వారి వద్ద నుంచి తిరిగి తీసుకోవటం జరుగుతుందన్నారు.పథకాల అమలు విషయంలో దళారులను నమ్మ వద్దని,ఇలాంటి వారు ఉంటే వారిపైకఠిన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యలు కలిపించా లన్నారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు సమిష్టిగాపనిచేయాలలిని ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయవద్దన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డి వెంకటేశ్వర్లు,తహశీల్దార్లు రవి,కృష్ణవేణి,ఎంపీడీఓలు బలరాజు,వీరస్వామి,సీఐ కరుణాకర్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ములకలపాటి మృతి





తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ములకలపాటి విజయ్‌కుమార్ మృతదేహాన్ని డిసిసిబి మేనేజర్ కూరాకుల నాగభూషణం, సీఈఓ రెహ్మాన్, మియాపూర్ ఏసిపి పూనాటి నరసింహారావులు సందర్శించి నివాళులర్పించారు. తల్లాడకు చెందిన విజయ్‌కుమార్ డిసిసిబి బ్యాంక్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ ఖమ్మం నుండి తల్లాడ వస్తుండగా కొణిజర్ల వస్తుండగా లారీ మృత్యువు రూపంలో వచ్చి ఢీకొనడంతో విజయ్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందారు. విజయ్‌కుమార్ అవివాహితుడు కావడంతో పాటు గ్రామస్తులతో ఎంతో సౌమ్యుడిగా ఉండేవారు. విజయ్‌కుమార్ మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులతో పాటు బంధువులు విషాదంలో మునిగిపోయారు.

పలువురు నివాళులు...

విజయ్‌కుమార్ మృతదేహాన్ని నాయకులు డి. భద్రరాజు, పిఆర్‌టియూ జిల్లా నాయకులు పూనాటి వెంకటేశ్వరరావు, రవి, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి దాలంశెట్టి శ్రీనివాసరావు, పూనాటి పిచ్చియ్య, ఎర్రి నరసింహారావు, డి. వెంకట్‌లాల్, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నాబార్డు డైరెక్టర్ బాల మురళీమోహన్‌రావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

## డిసిసిబి బ్యాంక్‌ను తనిఖీ చేసిన చైర్మన్

తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తల్లాడ డిసిసిబి బ్యాంక్‌ను చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీఈఓ రెహ్మాన్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రమ్యశ్రీ, సూపర్‌వైజర్ ప్రభాకర్‌తో బ్యాంక్ లావాదేవీలపై చర్చించారు. రైతులకు, ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సేవలందించినప్పుడే డిసిసిబి బ్యాంక్‌లకు గుర్తింపు లభిస్తుందన్నారు.

## ప్రజారోగ్య సేవలపై అభివృద్ధి కమిటీ సమావేశంలో సమీక్ష

కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త: కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ బానోత్ సునీత అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కన్వీనర్ డాక్టర్ నెల్లూరి చందన ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంను బుధవారం నిర్వహించారు.సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు, సంబంధించిన పరికరములు, అవసరములకు సంబంధించిన వాటిపై చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి.సైదులు, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ వల్లూరి సుధాకర్, ఎంపీటీసీ గుగులోత్ గబ్బు నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు : సిఐ రవిందర్



గుండాల, డిసెంబరు 27 ప్రభాతవార్త : ప్రజాపాలన కార్యక్రమంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలుతప్పవని గుండాల సిఐ రవిందర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ప్రజాప్రతినిధులచే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి నుండి 6-1-2024 వరకు జరిగే ప్రజా పాలన దరఖాస్తులు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో స్వీకరించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్ర మంలో స్త్రీలు, పురుషులు ప్రత్యేక క్యూలైన్‌లలో వెళ్ళి అధికార్లకు సహకరిం చాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఎవరైనా ఆటంకాలు కలిగించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యం,జడ్పిటిసి రామక్క, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు,అర్బన్,డిసెంబర్27, ప్రభాతవార్త: పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద ఉన్న ప్రముఖ ఆర్ఎంపీవైద్యులు కొనసాగుతున్న,టీ సుధాకర్,టీ. శ్రీనివాస్‌ల తల్లి మరణించి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యేకోరం కనకయ్య,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు అయన స్వగృహానికి వెళ్లి మృతిదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళిలర్పించారు.అనంతరం అయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి ప్రకటించారు.వీరితోపాటు పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు,వ్యాపారస్తులు,22,23వవార్డు కౌన్సిలర్లు అంకెపాక నవీన్‌కుమార్,కుమ్మరి రవీందర్ నివాళిలర్పించారు.

## ముదిరాజ్‌లను బీసీ-ఏ లో చేర్చాలి

ఇల్లందు,అర్బన్,డిసెంబర్27, ప్రభాతవార్త:




బీసీ-డీలుగా కొనసాగుతున్న ముదిరాజు కులస్తులను బీసీ-ఏ కేటగిరిలోకి చేర్చాలని ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకటేష్‌ప్రభుత్వాని కోరారు.బుధవారం మండలంలోని మామిడితోటలో ఏర్పాటు చేసి ముదిరాజ్ నిరుద్యోగుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ,ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు.ఆర్థికంగ,వృత్తిపరంగ వెనకబడి ఉన్నర్నారు.ఏజెన్సీలోని ముదిరాజులువృత్తి,ఉపాధి కోసం ఇబ్బందులుపడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు బీసీ-డీలుగాఉన్న వారి బీసీ-ఏలోకి మార్చలన్నారు.ప్రయివేట్ రంగాల్లో ముదిరాజ్ నిరుద్యోగులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కలిపించాలన్నారు.ఈ సమావేశంలో మండలంలోని తిలక్‌నగర్,, విజయలక్ష్మీనగర్, మొండితోగు, మాణిక్యారం పంచాయతిల పరిధిలోని ముదిరాజ్ సంఘం కులస్తులు పాల్గొన్నారు.ఈ సమావేశంలోసంఘం కోశాధికారి శ్రీనివాస్,జేఏసీ కన్వీనర్ ఉపేందర్,సిద్దయ్య,మొగిలి,లోకేష్,హరీస్,ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.




## మేడారానికి బస్సు సర్వీసు ప్రారంభం



గుండాల, డిసెంబరు 27 ప్రభాతవార్త : మండల కేంద్రం నుండి మేడారం సమ్మక్క-సారక్క జాతరకు భక్తుల సౌకర్యార్థం వరంగల్-2 డిపోకు చెందిన బస్సును ఎంపిపి ముక్తి సత్యం, జడ్పిటిసి రామక్కలు బుధవారం ప్రారంభించారు. ఈ బస్సు పసరలో ఉదయం 9:30 నిమిషాలకు బయలుదేరి గుండాలకు వచ్చి 11 గంటలకు మేడారం బయలుదేరుతుందని ఆర్‌టిసి అధికార్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారక్క జాతరకు వెళ్ళే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరం సీతారాములు, సిఐ రవిందర్, పూనెం సమ్మయ్య, మోహన్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



గుండాల, డిసెంబరు 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలో హరిహర సుతుడు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో ఘణంగా నిర్వహించారు. ఈ పడిపూజ కీ.శే, మానాల భద్రయ్య- శాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వెంకన్న- ప్రమీలరాణి, ప్రణీత్-యశస్విని దంపతుల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో నలువీధుల వెంట అయ్యప్పస్వాములు



నగర సంకీర్తన నిర్వహించారు. వేదపండితులు కేతముక్కల పవన్ కుమార్ శర్మ పడిపూజ, అభిశేకం నిర్వహించారు. కోదాడ భాస్కర్ గురుస్వామి బృదంచే నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక పూజల నడుమ పదునెట్టాంబడి వెలిగించారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల నుండి పడిపూజ కార్యక్రమానికి భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, ప్రభాకర్, సతీష్, శ్రవన్, అయ్యప్ప స్వాములు రవి, టి సురేశ్, యాకయ్య, ఉపేందర్, లక్ష్మినారాయణ, యాకరాజు, సుజీత్, ఉదయ్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులతండా లో వైభవంగా అయ్యప్పల ఇరుముడి

కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త: కామేపల్లి మండలం టేకులతండా రామాలయంలో అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా బుధవారం నిర్వహించారు.అయ్యప్ప భక్తులు లకావత్ వీరన్న, భూక్యా సోమ్లా తదితరులు దీక్షలు ముగించుకొని శబరికి బయలుదేరి వెలుతున్న క్రమంలో ఇరుముడి కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో గురుస్వామి తాళ్ళూరి జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,అన్నదానం నిర్వహించారు.పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సపావట్ కిషన్, అనంత రాములు, నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలకు రేషన్ కార్డు తప్పని సరి : సోయం

దమ్మపేట ఏజెన్సీ, , ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 6 గ్యారెంటీలను అమలు చేస్తుందని, దీనికి తెల్ల రేషన్ కార్డు తప్పని సరి అని ఎంపిపి సోయం ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభల నిర్వహణపై అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి సోయం ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఎంపిడివో నాగేశ్వరరావు, తహసీల్దార్ ముజాహుద్దీన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశ తలపెట్టిన 6 గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు ఫారంలను ఎంపిక చేసిన సిబ్బందిచే






ప్రజలకు ఉచితంగా అందివనున్నామని తెలిపారు. లబ్ది దారులు దరఖాస్తులను భర్తీ చేసి అట్టి దరఖాస్తు ఫారంలను గ్రామ సభలో అందజేసే విధంగా ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ దరఖాస్తుఫారంలో గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ గృహాలు, మహాలక్ష్మీ, గృహ జ్యోతి, రైతు బరోషా, కౌలు రైతు కావాల్సిన పథకాలు మొత్తం ఒకే దరఖాస్తులో ఉన్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్, పాస్ ఫోర్ట్ ఫోటో జత చేసి పంచాయతీ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. అలాగే అశ్వారావుపేట ప్రత్యేక అధికారిణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధవి మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే పూర్తి స్థాయిలో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, ఎంపివో రామారావు, సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఒకే దరఖాస్తు ఐదు పథకాలు వర్తింపు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త: ప్రభుత్వం నేటి నుండి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారెంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో మండలంలోని ఆర్యవైశ్యులకు మండల, పట్టణ అధ్యక్షులు బుధవారం పలు సూచనలు చేశారు. ఈమేరకు మండల అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు జల్లిపల్లి లోకేనాద్‌లు మాట్లాడుతూ నేటి నుండి జనవరి 6వ తేదీ వరకూ ఐదు పథకాలకు సంబంధించి అధికారులు ఒక్కో గ్రామ పంచాయతీలో సభలు పెట్టి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఒకే దరఖాస్తులో ఐదు పథకాలకు సంబంధించి వివరాలు పొందు పర్చవచ్చని వేర్వేరు దరఖాస్తులు అవసరం లేదని అన్నారు. కావున మండలంలోని ఆర్యవైశ్యులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ప్రజాపాలన సన్నాహక సమావేశం



అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త: తెలంగాణా ప్రభుత్వం అందించే అభయహస్తం పథకంలో లబ్దిదారుల ఎంపిక కొరకు గురువారంనుండి ప్రారంభించే ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణకు సంబందించిన విధివిదానాలపై ఎంపిడిఓ అన్నపూర్ణబుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన ఈ సమావేశంలోఆమె మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలోని కార్యదర్శులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు అందుబాటులో ఉండాలని, కౌంటర్లు ఏర్పాటు చేసి ధరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఆరు గ్యారంటీలకుసంబందించిన ధరఖాస్తులను అధికారులే క్రమసంఖ్య వేసి ఇస్తారని, లబ్దిదారులు ఆందోళన చెందనవసరంలేదని,ప్రతి ఒక్కరినుండి ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. డిప్యీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగాచేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల స్వీకరణలో

## ప్రజాపాలనపై అవగాహన సదస్సు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ప్రారంభిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, అధికారులతో జరిగిన ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు గ్యారెంటీల అమలుకోసం ప్రజాపాలన గ్రామ సభల ద్వారా పలు పథకాల కోసం దరఖాస్తులు 28వ తేదీ నుండి 2024 జనవరి 6వ తేదీ వరకు గ్రామ సభల ద్వారా స్వీకరించడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు తీసుకొని నమోదు చేసుకొని రశీదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కావున అధికారులు సమన్వయం చేసుకోవాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్యారెంటీల అమలుకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్న నేపథ్యంలో ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని వేదాంతపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ సోమిని శివశంకర్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ ప్రజలు రైతుభరోసా, మహాలక్ష్మి, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దళారులను నమ్మకుండా నేరుగా పంచాయతీ గ్రామ సభలో సంప్రదించాలని పంచాయతీలో అప్లికేషన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అప్లికేషన్ కూడా సభలో ప్రత్యేక కౌంటర్ ద్వారా ఉచితంగా పూర్తి చేయడం జరుగుతుందని కావున ప్రజలు గమనించి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.



ప్రజలు అధికారులకు సహరి ంచాలని, అవాంఛనీయ సంఘటనలుసృష్టించినా, మద్యం తాగి అల్లర్లు చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ జగదీశ్వరప్రసాద్, జడ్పీటిసి లాలమ్మ, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, ఎపియం రాంభద్రయ్య, వైస్ ఎంపిపి రామారావు పలువురు అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం



దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 27, ప్రభాతవార్త: సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ యార్లగడ్డ ఈశ్వర్‌రావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు యార్లగడ్డ భాస్కర్‌రావు మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భావం నుండి పేదల పక్షాన అనేక పోరాటాలు చేసి పేదలకు ఇళ్లు, వ్యవసాయ భూములు ఇప్పించిన ఏకైక పార్టీ సీపిఐ అన్నారు. ఈ ఆవిర్భావ వేడుకలను మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగెళ్లపూడి శివ కృష్ణ, ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి బత్తుల సాయి, మండల నాయకులు దొంగ లక్ష్మీ నారాయణ, రాపోలు శ్రీమన్నారాయణ, మహిళా సమాఖ్య నాయకులు ఎస్‌కె. జాన్‌బీ, బి. మురళీ, ఎస్‌కె. జానిభేగం,వీరస్వామి, తోట ప్రసాద్, కోకిలంపాటి వెంకటేశ్వరరావు, రాధిక ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశమిస్తే ఎంపిగా పోటీచేస్తా : మల్లు నందిని



అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త: కాంగ్రేస్‌పార్టీ అవకాశమిస్తే ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా పోటీచేస్తానని ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క సతీమణి నందిని అన్నారు. బుధవారం మండలంలో వైరా ఎమ్మెల్యే రాములునాయక్‌తో కలిసి పర్యటించిన ఆమె ప్రముఖ దేవాలయాలైన శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామివారిని, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఖమ్మంజిల్లా కాంగ్రేస్ పార్టీ అడ్డా అని, రాష్ట్ర ప్రజల కష్ట, సుఖాలు తెలుసుకునేందుకు భట్టి విక్రమార్క 1400 కిలో మీటర్లు పాదయాత్ర చేశారని, కాంగ్రేస్ ప్రజల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలను 100 రోజులలోనే అమలు చేస్తామని ముఖ్యమంత్రి తెలియజేశారని, అందులో భాగంగానే గురువారం నుండి అధికారులు గ్రామాలలో ధరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోకార్యకర్తలతో కలిసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గా ంధీ,వర్సా వెంకటేశ్వరరావు, భీముడు, ప్రసాద్, లాలయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులు ప్రజలకు సహకరించాలి



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త: కొత్త ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా పలు పథకాల అమలుకై దరఖాస్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సహకరించాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తులు చేసుకునే విషయంలో ప్రజలకు సహకరించి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళేందుకు కృషిచేయాలన్నారు.

# ఆలయ అభివృద్ధి నా లక్ష్యం

## సహకరించని దేవాదాయ శాఖాధికారులు - రశీదు లేకుండా విరాళాలు తీసుకోవడం లేదు...

**విలేకరుల సమావేశంలో ఛైర్మన్ ఐలయ్య**

*కారేపలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తాను ప్రధానంగా దేవాలయ అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని సింగరేణి గ్రామంలోని సంత ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆలయ ఛైర్మన్ అడ్డగోడ ఐలయ్య బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల సంత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఆలయ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే ఒక విజన్‌తో అభివృద్ధి చేస్తానని చెప్పానని దానికి కట్టుబడి పని చేస్తున్న దేవదాయ శాఖ సిబ్బంది సహకరించడం లేదని వాపోయారు. రాజకీయ అనుభవం మండలంలో ఉన్న పరిచయాల నేపథ్యంలో ఆలయ అభివృద్ధికి



దాతల సహకారం కోరిన వెంటనే అనేక మంది దాతలు ఆలయంలో ఉన్న సమస్యల పైన స్పందించి విరాళాలు ఇస్తామని హామీలు ఇచ్చారన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఆలయానికి ప్రహారీ కూడా నిర్మాణానికి ఇప్పటికే దేవదాయ శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాశానని సంబందిత అధికారులు వచ్చి ప్రతిపాధనలకు అవసరమైన వివరాలు సేకరించాలని, ఇప్పటివరకు ఎటువంటి అనుమతులు రాలేదని అన్నారు. అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దాతల నుండి హామీలు మాత్రమే తీసుకున్నామని, రశీదు లేకుండా ఒక్క రూపాయి కూడా విరాళాలు సేకరించలేదని ఘంటాపథంగా చెప్పారు. తాను ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుమారు 6నెలల కాలంలో మేనేజర్ నల్లమోతు శేషయ్య విధులకు సరిగా హాజరు కాలేదని, విధుల హాజరు పట్టికలో మాత్రం హాజరైనట్లు సంతకాలు పెట్టుకున్నారని అన్నారు. స్ధానిక సిబ్బంది సైతం సరిగా విధులు నిర్వహించడం లేదని వీటి పైన పూర్తి నివేదికలతో ఉన్నత స్ధాయి అధికారులకు తెలియపరుస్తానని, ఏది ఏమైనా ప్రజలందరి సహకారంతోటి అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. ఛైర్మన్ అనుమతి లేకుండా మేనేజర్ ఏలా పత్రిక ప్రకటన ఇస్తారని అన్నారు. సమావేశానికి మేనేజర్‌ను హాజరు కావల్సిందిగా కోరినా రాలేదని తెలిపారు.




## ప్రజా పాలన దరఖాస్తుల పంపిణీ షురూ....



*కారేపలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ధరఖాస్తుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాచందన, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, మండల ప్రత్యేక అదికారి కె అజయ్‌కుమార్‌లు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం సరఫరా చేసిన ప్రజాపాలన ధరఖాస్తులను అందజేసి గ్రామసభలలో ఏ విధంగా ధరఖాస్తు చేయాలో వివరించారు. గ్రామాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని పథకాల అమలను పారదర్శకంగా నిర్వహాజంచడానికి ప్రభుత్వం పూర్తిగా సంసిద్దంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి గ్రామ సభల ద్వారా అర్హులైన పథకాలకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సభలు నిర్వహించే గ్రామాల్లో ధరఖాస్తులు ప్రతి కుటుంబానికి అందజేస్తున్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులతో పాటు పాస్ ఫోటో, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లు జతపరిచి గ్రామ సభల్లో అధికారులకు అందజేయాల్సి ఉంటుందన్నారు.

## రాములోరి తలంబ్రాల ఊరేగింపు....



*కారేపల్లి,డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

రాములోరి తలంబ్రాల ఊరేగింపు కార్యక్రమం కేనుల పండుగగా సాగింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లలోని శ్రీ షిర్డీ సాయిబాబు ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సంత, పెద్దమ్మతల్లి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. భనలు, మహిళల కోలాటాలు, సంకీర్తనల మధ్య స్వామి వారి రథాన్ని ఊరేగించారు. బస్టాండ్ కూడలిలో జాతీయ రహదారిపై హనుమాన్ చాలీసా పఠించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ జిల్లా ఉపాధ్యక్షులు జంగ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, బాలయ్య, ఎర్ర నర్సింహారావు, బుచ్చిబాబు, సమ్మయ్య, సాయి భరత్, బోడవరపు రమేష్, వెంకటేశ్వర్లు, తురక నారాయణ, తిరుమలాచార్యులు, కొమరయ్య, నున్న కాంతయ్య, గంగయ్య, బిచ్చ నాయక్, చమన్‌లాల్, శేఖర్, నాగుబండి పిచ్చయ్య, రవి, మాధవ్, విజయ్, సన్నీ, శ్రీను, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపై అధికారులతో సమీక్ష సమావేశం



*కారేపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 6గ్యారంటీ పథకాల అమలులో భాగంగా గురువారం నుండి జరగనున్న ప్రజాపాలన గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ బుధవారం కోరారు. స్ధానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా 3జట్లుగా ఎమ్మార్వో, ఎంపీడీవో, డిప్యూటీ తహాశీల్దార్ బాధ్యులుగా వ్యవహరిస్తారని అన్నారు. గ్రామ సభల సందర్భంగా లబ్దిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అనుకున్న సమయానికి సభలు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామ సభలను ప్రజలందరూ వినియోగించుకోనేలా చూడాలని అజయ్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పంచాయతీ కార్యదర్శితో దరఖాస్తు అందజేత



*కారేపల్లి,డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సదస్సులో తమ అభ్యర్దిని తెలిపేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వమే ధరఖాస్తు ఫారాలను ప్రతి ఇంటికి పంచాయితీ కార్యదర్శుల ద్వారా అందజేస్తుందని ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ బుధవారం పేర్కొన్నారు. ప్రజా పాలన ధరఖాస్తుల కోసం జిరాక్స్ కేంద్రాల ఎదుట ప్రజలు బార్లు తీరారని సమాచారం రావడంతో కారేపల్లి గ్రామంలో జిరాక్స్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రజాపాలన ధరఖాస్తులపైన అవగాహన కల్పించారు. ధరఖాస్తు ఫారం ఇంటింటికి తిరుగుతూ పంచాయితీ సిబ్బంది పంపిణీ చేస్తారని, ఒక ఫారంలోనే రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన 6గ్యారంటీల పథకాలకు సంబంధించి వివరాలు ఉంటాయని, అర్హులైన లబ్దిదారులు తమ వివరాలను నమోదు చేసి గ్రామసభల్లో ఇవ్వాలన్నారు. దరఖాస్తు దారులకు సంబంధింత అదికారులు రశీదు సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆధార్ అప్‌డెట్ చేసుకుంటేనే పథకాలు వర్తిస్తాయని దుష్పచారం జరుగుతుందని, అటువంటి వాటిని ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని, ఆధార్ అప్‌డేట్‌కు పథకాల అమలుకు ఎటువంటి సంబంధం లేదని సూచించారు. ఇదే అదునుగా జిరాక్స్ దుకాణదారులు ధరఖాస్తులు విక్రయిస్తే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

## ట్రాఫిక్ పెండింగ్ చలానా రాయితీని మండల ప్రజలు వినియోగించుకోవాలి...

*కారేపల్లి,డిసెంబర్ 27, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీని ప్రకటించిందని ఈ సదవకాశాన్ని మండల వాహనదారులు వినియోగించుకోవాలని కారేపల్లి ఎస్సై పి రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే వారి సంఖ్య నానాటికి పెరిగి పోతుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈసారి ఆర్టీసీ వాహనాల ట్రాఫిక్ చలానాపై 90శాతం రాయితీ ఇవ్వగా టూ వీలర్స్, ఆటోలపై 80శాతం, కార్లకు, హెవీ వెహికల్స్‌పై 60శాతం రాయితీని ప్రకటించింది. ఈ రాయితీ ఈ నెల 26 నుండి జనవిర 10వరకు ఉంటుంది. పెండింగ్ చలాన్లు ఉన్న వాహనదారులు ఆన్‌లైన్ ద్వారా గాని వీ సేవ కేంద్రంలోకి వెళబ్బ పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్లను చెల్లించవల్సిందిగా పేర్కొన్నారు.

## కారేపల్లిలో అయోధ్య అక్షింతల పంపిణీ



*కారేపల్లి,డిసెంబర్ 27, ప్రభాతవార్త :*

అయోధ్యలో జనవరి 22న శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన దేవుడి అక్షింతలు బుధవారం కారేపల్లి చేరుకున్నాయి. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను కారేపల్లి భక్త బృందం ఎదురుగా ఉరేగింపుగా సాయిబాబా ఆలయానికి తీసుకువచ్చారు. ఈ అక్షింతలను మండలంలోని 41 గ్రామ పంచాయితీలకు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన అక్షింతలను గ్రామంలోని ఆయలంలో ఉంచి జనవరి 1 నుండి 15వ తేదీ మధ్య ఇంటింటికి పంపిణీ చేయటం జరుగుతుందని భక్త మండలి తెలిపారు. జనవరి 22న అనంతరం అక్షించలను శిరస్సుపై ఉంచు కోవాలని సూచించారు. కరసేవకునికి సన్మానం 1992లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య రామ మందిరం నిర్మాణానికి వెళబ్బన కరసేవకుడు తురక నారాయణను బుధవారం సన్మానించారు. అయోధ్య రామ మందిరం కల సాకారమైన వేళ కరసేవకులను రామభక్తమండలి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. కరసేవకుల ధీరోదాత్తను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగా వెంకటేశ్వర్లు, గొడుగు శ్రీనివాస్, యర్రా నర్సింమారావుగుప్తా, సూర్యదేవర వెంకటేశ్వర్లు, ఆమంచ బుచ్చిబాబు, బోళ్ళ కోమరయ్య, పిచ్చయ్య, చౌడారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకతీతంగా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలి: ఎమ్మెల్యే మట్టా

పెనుబల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఆరు గ్యారెంటీల పథకాలకు రాజకీయాల కతీతంగా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన సమీక్షలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు సాగే ప్రజాపాలన (గ్రామసభ)లలో వచ్చే దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఆరు గ్యారెంటీల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫొటోలను జతపరచాలని, ఒక వేళ రేషన్



కార్డు లేకపోయినా ఆధార్ కార్డును జతపరిస్తే సరిపోతుందన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు కుల, ఆధాయ ధృవపత్రాలు కావాలని బయట ప్రచారం జరుగుతుందని అలాంటి అబద్దపు ప్రచారం నమ్మవద్దని, అందుకు తగిన విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు పెన్షన్ పొందే లబ్దిదారులకు దరఖాస్తు అవసరం లేదని, గ్యాస్ బండలు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ. 2,500/- గృహ జ్యోతి పథకం క్రింద దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుదారులు జనవరి 6తో ముగుస్తుందని భావించవద్దని, దరఖాస్తులు తీసుకుని పూర్తి చేసిన తరువాత సంబంధిత పంచాయితీ కార్యదర్శులు గాని, ఎంపిడిఓ, తహశీల్దార్లకు సమర్పించాలని, దరఖాస్తుల కోసం ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల ప్రత్యేకాధికారి డి. శ్రీనివాసులు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ గంటా శ్రీలత, ఎంపిఓ మండల పంచాయితీ అధికారి కిషోర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ముద్దునూరు హెల్త్ అవెర్‌నెస్ కేంద్రాన్ని సందర్శించిన నేషనల్ క్వాలిటీ బృందం



తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని ముద్దునూరు హెల్త్ అవెర్‌నెస్ కేంద్రాన్ని బుధవారం నేషనల్ క్వాలిటీ ఎసెస్‌మెంట్ టీమ్ సభ్యులు అఖిలా అన్సారి, సునీల్‌కుమార్, శ్రీవత్సవాలు సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్



ద్వారా అందించే సేవలను స్థానిక ప్రజలను, ఆరోఓగ్య సిబ్బందిని అడిగి తెలుసుకుని, రిజిస్టర్స్, పరికరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రత్న మనోహర్, జిల్లా క్వాలిటి మేనేజర్ ఉపేంద్ర, పల్లె దవఖానా వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, మహేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్లు భాస్కర్, పెద్ద పుల్లయ్య, మేరమ్మ, భద్రమ్మ, వసంత కుమారి, ఎంఎల్‌హెచ్‌పిలు త్రివేణి, కుమారి, రాజశ్రీ, ఎఎన్‌ఎంలు జయకుమారి, సుజాత, ఎల్‌టి కృష్ణ, సురేష్, రాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలను విజయవంతం చేయండి

తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు చేపట్టే అభయ హస్తం, ప్రజా పాలనా గ్రామసభలను విజయవంతం చేయాలని తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి తెలిపారు. ఈ నెల 28వ తేదీన మంగాపురం, రామచంద్రాపురం, అంబేద్కర్ నగర్, కొడవటిమెట్ట గ్రామాల్లో, 29న రంగం బంజర, మల్సూరు తండా, కొత్త వెంకట గిరి, బిల్లుపాడు, 30న





మిట్టపల్లి, నూతనకల్, అన్నారుగూడెం, 2వ తేదీన ముద్దునూరు, కేశవాపురం, తల్లాడ, 3వ తేదీన కలకొడిమ, బస్వాపురం, తల్లాడ, బాలపేట, 4న వెంగన్నపేట, పినపాక, మల్లారం, రేజర్ల, 5న రామానుజవరం, లక్ష్మీపురం, కుర్నవల్లి, 6న తెలగవరం, గోపాలపేట, గొల్లగూడెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 'ప్రజా పాలన గ్రామ సభలు' జయప్రదం చేయండి

### ప్రజలందరి దగ్గర దరఖాస్తులు స్వీకరించండి

### మండలాల్లో అధికారులంతా టీమ్ వర్క్ చేయండి

### సమావేశంలో ఎమ్మెల్యే డా. రాఘమయి



సత్తుపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి నుండి రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ప్రశేశ పెడుతున్న ప్రజా పాలన గ్రామ సభలు నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అధికారులకు సూచించారు. ప్రజా పాలన గ్రామ సభలు విజయవంతం చేయాడానికి సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలంయలో కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి అధ్యక్షతన మరియు మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి అధ్యక్షతన



బుధవారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు పై రెండు చోట్ల జరిగిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే డా. రాఘమయి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో అభయహస్తం గ్యారెంటీల పథకాలు అమలు చేయడానికిగాను నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించ తలపెట్టడం జరుగుతుందని ఈ గ్రామ సభల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో, సత్తుపల్లి పట్టణంలో ఈ ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించ తలపెట్టినట్లు ఆమె తెలిపారు. నియోకవర్గంలోని ఐదు మండలాల్లో ఆయా మండలాల తహసీల్దార్లు మరియు ఎంపిడివోలు టీమ్ లీడర్లుగా వారితో పాటు వారి సిబ్బంది కూడా సమన్వయంతో గ్రామాల్లో గ్రామ సభల ద్వారా ప్రజలందరి దగ్గర ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి, రైతు బరోషా, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, చేయూత గ్యారెంటీ పథకాల అమలు కోసం అధికారులు ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించాలని ఎమ్మెల్యే రాఘమయి అధికారులకు సూచించారు. మండలాల్లోని ఆయా గ్రామాలలో మరియు స త్తుపల్లి మున్సిపాలిటిలోని అన్ని వార్డులో మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, తహసీల్దార్ యోగేశ్వరరావులు టీమ్ లీడర్లుగా వారి సిబ్బందితో సమన్వయంతో అన్ని వార్డులలో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించి పైన తెలిపిన గ్యారెంటీ పథకాలపై ఎటువంటి పక్షపాతం లేకుండా ప్రజలందరి దగ్గరి నుండి దరఖాస్తులు స్వీకరించాలని ఎమ్మెల్యే రాఘమయి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఎటువంటి పక్షపాతం లేకుండా అందరి వద్ద దరఖాస్తులు స్వీకరించాలని గ్రామ సభల వద్ద ప్రజలకు ఎలాంటి అసౌకార్యలు కలగకుండా టెంట్‌లు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, వృద్ధులకు, వికలాంగులకు, గర్భిణీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే రాఘమయి అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండివో జయరామ్, ఎంపివో కృష్ణ, ఏవో శ్రీనివాసరావు, ఐసిడిఎస్‌పివో కొండమ్మ, పలు శాఖల అధికారులు మరియు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్‌లు మందపాటి పద్మజ్యోతి, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, షేక్ నాగులమీర, చాంద్ పాషా, ప్రవీణ్ కుమార్ తితరులతో పాటు మున్సిపల్ సిబ్బంది అన్ని మండలాలకు చెందని తహసీల్దార్‌లు,ఎంపిడివోలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారిగా . రాఘమయి దయానంద్‌కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె. సుజాతలు మర్యాధ పూర్వకంగా ఆమెకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.




## గ్రామపంచాయితీ బిల్డింగ్ పనులను పరిశీలించిన పసుమర్తి



కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

నిర్మాణ దశలో ఉన్న హనుమతండా గ్రామపంచాయితీ బిల్డింగ్ పనులను బుధవారం సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో క్వాలిటి కాంట్రాక్టర్ అనుభవం గల జిల్లా నాయకులు పసుమర్తి చందర్‌రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ నాయక్, బానోత్ లాల్‌సింగ్, నాగులు, మాజీ సర్పంచ్ నరసింహ, ఎన్. మంగ్య, ధరావతు శివాజి, భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బంథీగా ప్రజాపాలన గ్రామసభలు: ఆర్డిఓ

కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త



కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోగల ఆరు మండలాలలో డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు మండలాలలో ఉన్న గ్రామ పంచాయితీల ఆవరణలలో తహశీల్దార్, ఎంపిడిఓ, ప్రత్యేక అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి, దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆర్డిఓ అశోక్ చక్రవర్తి విలేకర్ల సమావేశంలో బుధవారం వివరించారు. ప్రజలకు దరఖాస్తులన్నీ ఉచితంగా గ్రామాలలో సిద్దంగా ఉన్నాయని, దరఖాస్తులు రెండు విభాగాలు, మొదటి విభాగం వివరాలు, రెండో విభాగంలో పథకాలకు అర్హతలు, పది రోజుల పాటు గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు తీసుకోనున్నారని వివరించారు. గ్రామ సభలలో అభయహస్తం, ప్రజాపాలన దరఖాస్తు పేరుతో దరఖాస్తు రెడీ చేసిందని, ప్రభుత్వం అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు సిద్దం చేసిందని ఆర్డిఓ వివరించారు. ఆధార్ కార్డు నెంబర్, రేషన్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్, వృత్తి ఇలా కుటుంబ సభ్యుల వివరాలు నింపేందుకు దరఖాస్తు గ్రామాల్లోని ప్రజలు అందించేందుకు స్థానిక సిబ్బంది ఉద్యోగుల ద్వారా ప్రణాళిక సిద్దం చేసినట్లువివరించారు.

## సంక్షేమ పథకాలపై అవగాహన



కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఆరు సంక్షేమ పథకాలు అమలుపై కల్లూరు రైతు వేదికలో పంచాయితీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, సర్పంచ్‌లకు, పలు శాఖల అధికారులకు, సిబ్బందికి బుధవారం తహశీల్దార్ పులి సాంబశివుడు అవగాహన కల్పించారు. నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు సంక్షేమ పథకాలు అమలుకు ఇంటింటికి దరఖాస్తులు అందించి, గ్రామసభలలో పూర్తి చేసి స్వీకరిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సునీత, డిఎల్‌పిఓ ప్రభాకర్‌రావు, డిటి బాబ్జి ప్రసాద్, సిడిపిఓ కృష్ణకుమారి, ఐకెపి ఏపిఎం వెంకట రామారావు, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకుల ఉపాధ్యాయుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లివిస్ స్టన్

*బోనకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

టిఎస్ యుటిఎఫ్ అనుబంధ బిసి గురుకుల ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా బోనకల్ బిసి వేల్ఫేర్ ఉపాధ్యాయుడు లివిస్ స్టస్ ఎన్నికయ్యారు. బిసి గురుకుల ఉపాధ్యాయుల విభాగం రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్.శ్రీజన అధ్యక్షతన జరిగింది. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. గురుకుల ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం తగ్గించాలని, శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని, పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని తదితర తీర్మానాలను సమావేశం అమోదించింది. అనంతరం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. టిఎస్ యుటిఎఫ్ బిసి గురుకుల ఉపాధ్యాయుల విభాగం రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా ఎస్.శ్రీజన, ప్రధాన కార్యదర్శి జి.లివిన్స్టన్, కోశాధికారిగా కె.అంజనేయులు, ఉపాధ్యక్షులుగా జె.రామకృష్ణ, సిహెచ్.సతీష్, వి.మురళీ, ఎ.అరుణాదేవి, వి.స్వర్ణలత, బి.రమేష్, కార్యదర్శులుగా జి.రమేష్, ఎన్.సునీల్, సిహెచ్.కృష్ణయ్య, ఆర్.మధు, వి.లింగదాస్, లావణ్యలతో పాటు మరో 15 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక పట్ల టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి వి.రాంబాబు, జిల్లా నాయకులు సదాబాబు, బోనకల్ మండలాధ్యక్షులు బి.ప్రీతమ్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, కోశాధికారి కె.రమేష్, ఉపాధ్యక్షులు ఎంసిఆర్ చంద్రప్రసాద్, ఉపాధ్యక్షురాలు కె.సౌభాగ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బిసి సంక్షేమ గురుకుల విద్యాలయాల పనివేళలను ఇతర సంక్షేమ గురుకుల విద్యాలయాలతో సమానంగా మారునప చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు. ఎస్సి, ఎస్టి, మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు అనుకూలంగా పని వేళలు మార్చినప్పటికి బిసి గురుకులాల్లో మార్చకుండా ఏకసభ్య వైఖరితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.




## గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*



రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అభయహస్తం పేరిట ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ఈ నెల 28వ తేదీ నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు నేలకొండపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో నిర్వహించనున్న ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లిలో స్ధానిక విలేకరులతో రేగూరి వాసవి మాట్లాడుతూ ఈ గ్రామసభలలో ఆరు గ్యారెంటీలైన మహలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, యువ వికాసం పథకాల కొరకు అర్హులైన లబ్దిదారుల నుంచి అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తారని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. పేదవర్గాల ప్రజల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు లక్ష్యంగా పని చేస్తోందని చెప్పారు. ఈ గ్రామసభలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయండి

### స్పెషలాపీసర్ కొండపల్లి శ్రీరామ్

*నేలకొండపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

అర్హులైన పేదలు ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందే విధంగా కృషి చేయాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి, నేలకొండపల్లి మండల స్పెషలాపీసర్ కొండపల్లి శ్రీరామ్ వెల్లడించారు. ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే జనవరి 6వ తేదీ వరకు జరగనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణ నందు గల రైతువేదిక నందు ప్రజాపాలన గ్రామసభల నిర్వాహణ పై అధికారులకు దిశా నిర్దేశం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారెంటీల పేరుతో పేద ప్రజలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను



చేపట్టిందన్నారు. వాటిలో మహలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద మహిళకు రూ.2,500లు నగదు, రూ.500లకే గ్యాస్ సిలెండర్ అందిస్తుందన్నారు. రైతుభరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు ప్రతి ఏటా రూ.12వేలు ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు సొంత ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు నగదు అందించనున్నట్లు ఆయన చెప్పారు. అమరవీరులు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్ధలం అందిస్తుందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. చేయూత పథకం ద్వారా వృద్దులు, వితంతువులకు రూ.4వేలు పెన్షన్‌తో పాటు దివ్యాంగులకు రూ.6వేలు పెన్షన్ ఇస్తుందన్నారు. అర్హులైన పేదలు ఈ పథకాల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. ధరఖాస్తు చేసుకునే లబ్దిదారులు తమ ధరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్‌లను జతపర్చాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోండి

### చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి

*బోనకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఇతర మంత్రి వర్గ సహచరుల చేతుల మీదుగా ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం అవుతుననదని అని డిసెంబర్ 28 నుంచి జనవరి 6 2024 వరకు ప్రజల నుంచి దరఖాస్తుల గ్రామసభలో స్వీకరిస్తారని తెలిపారు. ఈనెల 28 నుంచి జనవరి 6వరకు నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆరు పథకాలు దరఖాస్తులను గ్రామ సభల ద్వారా అధికారులకు అందజేయాలన్నారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రజాపాలన గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

*కామేపల్లి, ప్రభాతవార్త:*


ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రతి ఒక్కరూ 6గ్యారం టీల పథకాల అమలు కోసం సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. పండితాపురంలో బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆశలను కోరికలను వమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన 20రోజుల్లోనే 6గ్యారంటీల పథకాల అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం ˇ హామీలను తుంగలో తొక్కారని, అలా కాకుండా కాంగ్రెస్ హామీలను 100శాతం అమలయ్యేలాగా చర్యలు తీసుకుంటుందని మల్లిబాబు యాదవ్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా



నాగేంద్రబాబు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటింబడ్ల ప్రసాద్, బానోతు నర్సింహానాయక్, రైతు సంఘం నాయకులు గుంటుపల్లి వెంకట్రావు, బానోతు శ్రీను, మేకల మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు తర్వాత ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చు: పైడిపల్లి

*బోనకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లాలని ఉద్దేశంతో ప్రజాపాలన ద్వారా గ్రామసభలు నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని పైడిపల్లి కిశోర్‌బాబు ప్రజలకు సూచించారు. గ్రామసభల్లో డిసెంబర్ 28నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని పురుషులకు, మహిళలకు విడిగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా రోజుల్లో రద్దీ వల్ల అప్లికేషన్ ఇవ్వలేని వారు ఆ తర్వాత కూడా మండల ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## ఉత్తమ రైతులకు ఘన సత్కారం

*కామేపల్లి, ప్రభాతవార్త :*

సేంద్రియ ఎరువులతోనే రైతులకు సిరి సంపదలు వస్తాయని మారుతి అగ్రో అండ్ ఫెర్టిలైజర్స్ టెక్నాలజీస్ అన్నదాత సంస్థ చైర్మన్ అడ్డగుల్ల సత్యనారాయణ అన్నారు. ముచ్చర్లలో అన్నదాత మారుతి అగ్రిటెక్ సంస్థ 6వ,వార్షికోత్స వ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రసాయనిక ఎరువులు వాడకం వల్ల భూమిలో సూక్ష్మ జీవులు చనిపోయి రైతులు పండిస్తున్న పంటలకు అనేక రకాల వైరస్‌లు వ్యాప్తి చెంది పంటలు దిగుబడి రాక అన్నదాతలు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశానికి వెన్నుముకైనా రైతు దేశ సంపద సృష్టిలో ప్రథమ స్ధానంలో ఉన్నప్పటికి ఆర్థికంగా అన్నదాతలు అభివృద్ధి చెందడం లేదన్నారు. ఎంతో మంది రైతుల ఆర్థిక అభివృద్ధిలో భాగస్వామ్యం వహించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.ఉత్తమ దిగుబడులు సాధించిన రైతులు రాయల రాజేష్, బానోత్ శ్రీను, బత్తుల నారాయణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. సంస్థ నూతన



సంవత్స ర డైరీలు,క్యాలెండర్లను ఆవిష్కరించారు. బయ్యారం వైస్ ఎంపీపీ తాత గణేష్, సంస్థ బ్రాంచ్ మేనేజర్ తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఏబీఎం రాంబాబు, సుమంత్, వీరభద్రం, గోపి, నాగబాబు, ఉపేందర్, కనకయ్య పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలపై అవగాహన సదస్సు

కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త: ప్రజా పాలన గ్రామసభల నిర్వహణపై బుధవారంమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సునీత రామదాసు నాయక్ అధ్యక్షతన అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి ప్రభుత్వ అమలు చేయనున్న 6గ్యారంటీల ఆవశ్యకతను వివరించారు.ధరఖాస్తుదారుని ఇంటిగ్రెటెడ్ అప్లికేషన్‌ను స్వీకరించే విధానంపై దిశా నిర్ధేశం చేశారు. సదస్సులో మండల ప్రత్యేక అధికారి జి.రవిబాబు, తహశీల్దార్ చల్లూరి సుధాకర్, ఎంపీపీ బానోతు సునీత, ఏపీఎం కట్టా సురేంద్రబాబు,ఏవో బి.తారాదేవి,సిడిపివో ఎన్.దయామణి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వి.లలితమ్మ,ఎం.పార్వతి,ఏపివో ఏ.శ్రీరాణి,ఆర్ఐ సక్రు, సీసీలు నల్లగాటి వీరయ్య,కట్టికోల వీరభద్రం,పెరుగు మల్లయ్య,ఇనపనూరి ప్రసాద్, కె.సరోజని,దేవ్‌సింగ్,పంచాయతీ కార్యదర్శులు హట్కర్ పార్వతి,భార్గవి, విజయ,ˉ ఽ.కోటేశ్వరరావు, అనిల్‌కుమార్,నెహ్రు,పిఆర్ ఏఈ పి.వాసు, మిషన్‌భగీరథ వర్క్ఇన్స్‌పెక్టర్ అంజం రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన నిర్వహణ కోసం నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారుల నియామకం



**కొత్తగూడెం, డిసెంబర్ 27 – ప్రభాతవార్త:** ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జరిగే ప్రరజాపాలన కార్యక్రమం పర్యవేక్షణకు నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. జిల్లాలోని 23 మండలాల పరిధిలోని 481 పంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో ప్రజా పాలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడానికి నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఐదుగురు ప్రత్యేక అధికారులు అదే విధంగా 23 మండలాలకు 23 మంది జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ చెప్పారు. పినపాక నియోజకవర్గానికి డీఆర్‌డీఏ పీడీ మధుసూధన్ రాజు, ఇల్లెందు నియోజకవర్గానికి స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం నియోజకవర్గానికి ఆర్డీవో శిరీష, అశ్వారావుపేట నియోజకవర్గానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధవి, భద్రాచలం నియోజకవర్గానికి భద్రాచలం ఆర్డీవో మంగీలాల్‌ను నియమించారు. అదే విధంగా మండలాల వారీగా... ఆళ్లపల్లికి జిల్లా ఆడిట్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, అన్నపురెడ్డిపల్లికి డీఎస్సీడీవో అనసూర్య, అశ్వాపురానికి జిల్లా మత్స్యశాఖాదికారి వీరన్న, అశ్వారావుపేటకు వెటర్నరీ అధికారి పూరంధర్, భద్రాచలంకు డీవై సీఈవో నాగలక్ష్మీ, బూర్గంపాడుకు ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ తిరుమలేష్, చంద్రుగొండకు మైనార్టీ అధికారి సంజీవరావు, చర్లకు డీఏవో అభిమన్యుడు, చుంచుపల్లికి డీఐవో సులోచనారాణి, దమ్మపేటకు పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, దుమ్ముగూడెంకు జిల్లా యువజన క్రీడల అధికారి పూరంధర్‌రెడ్డి, గుండాలకు డీఈవో వెంకటేశ్వర్లు, జూలూరుపాడుకు ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, కరకగూడెంకు ఏడీ జైసింగ్, లక్ష్మీదేవిపల్లికి జిల్లా లీగల్ మెట్లర్జీ అధికారి మనోహర్, మణుగూరుకు డీఎంవో ఆలీం, ములకలపల్లికి డీజీడబ్ల్యూవో బాలు, పాల్వంచకు జీఎం సీతారాం నాయక్, పినపాకకు ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, సుజాతనగర్‌కు డీఎం సివిల్ సప్లైస్ త్రినాధ్‌బాబు, టేకులపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత, ఇల్లెందుకు డీహెచ్‌ఎస్‌వో మరియన్న, కొత్తగూడెంకు ఇరిగేషన్ అధికారి అర్జున్‌లను నియమించారు.

## నేటి నుంచి గ్రామ, వార్డు సభల్లో దరఖాస్తుల స్వీకరణ

### - గ్రామాల్లో టాంటాం తో పాటు లౌడ్ స్పీకర్లతో ప్రచారం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం, డిసెంబర్ 27 – ప్రభాతవార్త:** ప్రజా పాలన, అభయహస్తం గ్యారెంటీలకు డిసెంబర్ 28 గురువారం నుంచి గ్రామ, వార్డు సభల్లో ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. రాష్ట్ర ప్రరభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తీసుకొస్తున్న ప్రజాపాలన కార్యక్రమంపై బుధవారం నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో టెలీకాన్ఫరెన్స్ నర్విహించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల స్థాయిలో పర్యవేక్షణకు ఐదుగురు ప్రత్యేక అధికారులు, 22 మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. గ్రామ పంచాయతీ, వార్డుల్లో నిర్వహించే గ్రామ సభలపై విస్త్రత ప్రచారం చేఉయాలని అన్నారు. టాంటాంలతో పాటు లౌడ్ స్పీకర్లతో ప్రచారంచేయాలని, ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహణ సమాచారం ధరఖాస్తు ప్రతీ కుటుంబానికి చేరాలని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు, మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామసభలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు.

## ఉమ్మడి జిల్లా నోడల్ అధికారిగా రఘునందన్‌రావు



**కొత్తగూడెం, డిసెంబర్ 27 – ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం అమలు తీరు పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నోడల్ అధికారిగా సీనియర్ ఐఏఎస్ అధికారి రఘునందన్‌రావును నియమించారు. ఉభయ జిల్లాలో ప్రజాపాలన సభల నిర్వహణ తీరును పరిశీలిస్తూ ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేలా కృషి చేయనున్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన వారు ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి



### - జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం, డిసెంబర్ 27 – ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల్లో పోటీ చరేసిన ఐదు నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రికార్డులను 29వ తేదీన జిల్లా ఎన్నికల అధికారి, వ్యయ పరిశీలకులు నిర్వహించే అకౌంట్స్ రీ కన్సులేషన్ మీటింగ్‌లో అందజేయాలని జిల్లా సహకార అధికారి, ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో ఎన్నికల వ్యయ నివేదికలు సమర్పణపై ఎన్నికల అకౌంట్స్ రీ కన్సులేషన్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు వేల్పుల శ్రీనివాస్, దాసరి మహేష్‌కుమార్, సీహెచ్ కోటయ్య, అంచ నాగరాజు, శంకరాచారీ, పోటీ చేసిన అభ్యర్థులు పోడియం బాలరాజు, కారం పుల్లయ్య, అభ్యర్థుల ఏజెంట్లు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సింగరేణిలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### 3 కేంద్రాల్లో 94.5 శాతం పోలింగ్

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యేలు రాఘమయి, కూనంనేని





**సత్తుపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా బుధవారం జరిగిన గుర్తింపు సంఘ ఎన్నికల్లో సత్తుపల్లిలోని 3 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో ప్రశాంత వాతావరణంలో కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7. గం నుండి ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5. గంటల వరకు ముగిసింది. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో 613 మంది కార్మికులకు గాను, 579 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, కిష్టారం ఓసీలో 137 మంది కార్మికులకు గాను 130 మంది కార్మికులు ఓటు హక్కును వినియోగించుకోగా, సమంతా కంపెనీలో 240 మంది కార్మికులకు గాను, 228 మంది కార్మికులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పై మూడు పోలింగ్ కేంద్రాలలో 990 మంది కార్మికులకు గాను 937 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 53 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదు. మొత్తం 94.5 శాతం పోలింగ్ నమోదైంది. జేవీఆర్ ఓసీ పోలింగ్ కేంద్రంలోకి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ పోలింగ్ సరళిని పరిశీలించేందుకు రావడం వల్ల ఏఐటియుసి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఏఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకుల మధ్య స్వల్ప వివాదం జరిఇంది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో సద్దు మనిగింది. అనంతరం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పోలింగ్ గేట్ బయటే ఏఐటియుసి నాయకుల శిబిరం వద్ద పోలింగ్ సరళిపై ఏఐటియుసి నాయకులైన ధార భీమయ్య, సముద్రాల సుధాకర్, మోతీలాల్, సిపిఐ నాయకులు దండు ఆదిరానాయణ, యోబులను అడిగి తెలుసుకున్నారు. ఈ స్వల్ప వివాదం మినహా, పై మూడు కేంద్రాలలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, తహసీల్దార్ యోగీశ్వరరావు, జేవీఆర్, కిష్టారం పీవోలు ఎస్. వెంకటాచారి, ఎంవి నర్సింహారావులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా కల్లూరు ఏసిపి బొజ్జ రామానుజం ఆధ్వర్యంలో సత్తుపల్లి టౌన్ మరియు రూరల్ సీఐలు జె. మోహన్‌బాబు, సిహెచ్. హనోక్‌ల ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సూయ జ్, వీర ( పసాద్‌ల ఆధ్వర్యంలో గట్టి పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం పై మూడు కేంద్రరాలను బ్యాలెట్ బాక్స్‌లను సీజ్ ప్రత్యేక వాహనాలను సింగరేణి కొత్తగూడెం కార్యాలయానికి పోలీస్ భద్రత మధ్య తరలించారు. వాహనం ఎస్కార్ట్‌గా మోహన్‌బాబుతో పాటు తహసీల్దార్ యోగీశ్వరరావు, సిబ్బంది తరలివెళ్లారు.

